# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 23, డిసెంబర్ 2024 16 పేజీలు


## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



కమలాపూర్, ప్రభాత వార్త: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేసీఆర్ కుటుంబాన్ని ఆదుకోవడంపై దృష్టి సారిస్తున్నారని తెలంగాణ శాసనమండలి సభ్యుడు బల్మూరి వెంకట్ విమర్శించారు.

16లో...



## మహిళల భద్రతే ముఖ్య ఉద్దేశం

**రాష్ట్ర డీజీపీ జితేందర్ భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ప్రారంభించారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్మించిన భరోసా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి స్వాగతం పలికారు.

2లో...



2 లో..

## వినూత్న ఆలోచనలతో

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్‌ల జీవితాలను మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఒక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని వికలాంగులను, ట్రాన్స్ జెండర్‌లను జిల్లా యంత్రాంగం అక్కున చేర్చుకుంటూ భరోసా కల్పిస్తుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు ట్రాన్స్ జెండర్స్ లకు ఉపాధి కల్పించాలని పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేశారు. 24 గంటలు నిరంతరాయంగా నాణ్యమైన సేవలు అందిస్తూ ఆ బంక్ ముందుకు సాగుతుంది. తక్కువ వ్యవధిలోనే వినియోగదారుల మెప్పు పొందుతూ దిగ్విజయంగా అమ్మకాలు కొనసాగిస్తోంది. ఆర్థిక పునరావాసం కింద దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ బంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

- నూతనత్వంతో దివ్యాంగులకు ఉద్యోగాల కల్పన
- దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్స్‌లకు చేయూత
- ఉపాధి కల్పించేందుకు దేశంలోనే ప్రప్రథమంగా సిరిసిల్లలో పెట్రోల్ బంక్ ఏర్పాటు
- వినియోగదారుల నుంచి అపూర్వ స్పందన
- ప్రతి నిత్యం లక్ష రూపాయల ఇంధనం అమ్మకాలు

## యువతకు ఉపాధి రూపకల్పనకు కృషి

2 లో..

- మార్పు కోసమే రాజకీయాల్లోకి..
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి
- మానకొండూర్‌లో నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం



మానకొండూర్, ప్రభాతవార్త: తెలంగాణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపాకల్పనతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని, కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ముందుగా మానకొండూర్ చెరువు కట్ట నుండి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్‌ఫోర్స్ నరేందర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## నిరుపయోగంగా కొడిమ్యాల బస్టాండ్



కొడిమ్యాల,ప్రభాతవార్త: నిత్యం వందల మంది అనేక వాహనాలు నిరంతరం నడిచే రహదారి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ నుండి జగిత్యాలకు, కొండగట్టుకు...

- బస్టాండ్ ఉన్న లోనికి రాని బస్సులు
- నిత్యం వందల మంది ప్రయాణం
- రోడ్డుపైనే ప్రయాణికుల అవస్థలు
- ఏళ్లు గడిచినాఇదే దుస్థితి
- పట్టించుకోని అధికారులు, నాయకులు

# వినూత్న ఆలోచనలతో దివ్యాంగుల జీవితాల్లో వెలుగు

మొదటి పేజి తురువాయి..



మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో రూ.2.50 కోట్ల విలువైన భూమి రాజన్న సిరిసిల్ల అధికార యంత్రాంగం కేటాయించింది. 2.50 కోట్ల తో ఐ.ఓ.సీ.ఎల్ యాజమాన్యం మంజూరు చేసిన బంక్ నిర్మాణాన్ని పూర్తి చేసింది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ నేతృత్వంలో జిల్లా సంక్షేమ శాఖా ఆద్వర్యంలో విజయవంతంగా కొనసాగుతుంది. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ నుంచి రగుడు వరకు ఉన్న రెండో బై పాస్ రోడ్ లోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో ఐ.ఓ.సీ.ఎల్ ఆద్వర్యంలో బంక్ ను నిర్మించారు. ఈ నెల 7న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కలిసి బంక్‌ను ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 24 మంది దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు పెట్రోల్ బంక్ లో ఉపాధి కల్పించేందుకు అధికారులు ఇప్పటికే శిక్షణ పూర్తి చేశారు. ప్రతి రోజూ 24 గంటలు సేవలు అందిస్తున్నారు. మూడు షిఫ్ట్ లలో సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. రోజుకు లక్ష రూపాయల వరకు బంక్‌లో అమ్మకాలు చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బంక్ లో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందుతున్నాయి. నాణ్యత, కొలతల్లో మంచి గుర్తింపు సాధించి ముందుకు సాగుతుంది. స్వల్ప వ్యవధిలోనే ప్రతి రోజు దాదాపు రూ. లక్ష విలువైన పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేస్తున్నారంటే ఈ బంక్ కు వినియోగదారుల నుంచి ఎలాంటి స్పందన ఉందో తెలుస్తుంది.



**- తోడ్పాటు అందించాలి.**

**- రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశాము. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పిస్తున్నము. నాణ్యమైన సేవలు వినియోగదారులకు అందుతున్నాయి. అందరూ పెట్రోల్ బంక్ సేవలు వినియోగించుకుని దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు తోడ్పాటు అందించాలి.



**- ప్రభుత్వానికి కృతజ్ఞతలు...వేముల శ్రీనివాస్, తడగొండ, బోయినపల్లి..**

మా లాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం గొప్ప విషయం. మాకు బంక్ నిర్వహణ పై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.



**- ఆర్థికంగా భరోసా.....ఆకుల సంధ్య, పెద్దూర్**

పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి మాకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చాలా గొప్పది. మాకు ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం కల్పించారు.



**- మాకు మంచి అవకాశం.....వెల్ది గణేష్, సిరిసిల్ల**

నేను డిగ్రీ పూర్తి చేశాను. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని తెలిసి ఇక్కడ దరఖాస్తూ చేసుకున్న, నాకు ఇక్కడ ఉద్యోగం ఇచ్చారు.

# యువతకు ఉపాధి రూపకల్పనకు కృషి



మొదటి పేజి తురువాయి..

పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వం నిరుద్యోగ భృతి అందజేయాలన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తన వంతుగా కృషి చేస్తానని వెల్లడించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 50వేల ఉద్యోగాలను నియమించడం గొప్ప విషయం అన్నారు. ఉద్యోగ నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలు తెలిసిన విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని, అభిమానులు, మేధావులు అభిప్రాయం మేరకు రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం రాదని.. ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు నెలకొల్పిఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనని గెలిపిస్తే నిరుద్యోగ యువత గొంతుకగా మండలిలో వారి సమస్యలు పరిష్కరిస్తానని వెల్లడించారు.. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మెదక్ జిల్లాలోని చాలా ప్రభుత్వ కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ వసూలు కాక విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థి సమస్యలు పరిష్కరించాలని కోరారు...గత 120 రోజులుగా ఉమ్మడి 4 జిల్లాల పరిధి లో పర్యటనలో భాగంగా చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటి సమస్యల పరిష్కారానికి



ముందుంటునన్నారు. కేజీ టు పీజీ వరకు అన్ని రంగాలపై అవగాహన ఉన్న తనను రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు... విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.. విద్యారంగం నుండి వచ్చిన తనకు ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని, నిరుద్యోగ నిర్మూలనకు ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నానని వెల్లడించారు...గతంలో గెలిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీలు నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు... వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో చాలావరకు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసేందుకు కృషి చేస్తాని అన్నారు.. గురుకుల,, మోడల్, కేజీబివి లలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ గురుకులాలలో కీచన్, మెస్,కేర్ టేకర్ సిస్టం నుసఫరెట్ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలన్నారు.. గత 11 రోజులుగా సర్వ శిక్ష అభియాన్ తమ న్యాయమైన డిమాండ్ల కోసం రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారని, త్వరలోనే వారికి ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. 317 జీవో ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ముందుగా మానకొండూరుకు విచ్చేసిన పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి టీం విఎన్ఆర్ ఆధ్వర్యంలో గజమాలతో ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు, యువకులు, టీం విఎన్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రతే భరోసా ముఖ్య ఉద్దేశం

మొదటి పేజి తురువాయి..

అనంతరం భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించామన్నారు. కరీంనగర్ లో భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుంచి అందుబాటులోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్, జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తుందన్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు. హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రాలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి, ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఐజి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , ఏసీపీ మాధవి , ఇన్స్పెక్టర్ శ్రీలత , ఎస్బిఐ బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపయోగంగా కొడిమ్యాల బస్టాండ్

మొదటి పేజి తురువాయి..

నల్లగొండ నరసింహస్వామి దేవస్థానంకు ప్రతి రోజు వెళ్లే వాహనాలు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ వారి బస్సులు వెళ్లే మార్గం జగిత్యాల నుండి వేములవాడ మార్గంల మధ్య స్టాప్ అయిన కొడిమ్యాల మండల ప్రయాణ ప్రాంగణం పరిస్థితి దీనంగా మారింది. వేములవాడ నుండి జగిత్యాలకు కొడిమ్యాల మీదుగా అదేవిధంగా కోరుట్ల నుండి కొడిమ్యాల మీదుగా కరీంనగర్ కు నిత్యం బస్సులు వెళుతూ ఉంటాయి. ఉచిత బస్సు ప్రయాణం, ఆర్టీసీ బస్సులో ప్రయాణము సురక్షితము అనే రోడ్డు రవాణా శాఖ వారి నిర్లక్ష్యంతో మధ్యలో ఉన్న కొడిమ్యాల బస్టాండ్ పరిస్థితి దీనంగా ఉండడంతో బస్సులు లోనికి వెళ్లకుండా రోడ్డుపైనే నిలిపి నేరుగా వెళుతున్నాయి. దీంతో ప్రయాణికులు రోడ్డుపైనే ఎండ వాన ఏది లేకుండా రోడ్డుపైనే నిలబడి వేచి చూడాల్సి వస్తుంది. అంతేకాకుండా ఈ బస్సులు రహదారిపైనే ఆపడంతో ఇతర వాహనదారులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వాలు ఏండ్లు పరిపాలించిన బస్టాండ్ పరిస్థితి మారలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ప్రయాణ ప్రాంగణం పిచ్చి మొక్కలతో,,ఒకవైపు పాడైన ముత్రశాలలతో, ఒకవైపు మురుగు కాలువ నాలాతో లోనికి వెళ్లకుండా మారింది. ప్రయాణికులు రోడ్డుపైన నిలబడి బస్సు ఎక్కే మార్గంలో ఏదైనా పొరపాటు జరిగి ప్రమాదమునకు గురి అయితే బాధ్యులు ఎవరు అనేది ప్రయాణికుల ఆరోపణ. ఇది ఇలా ఉంటే కొడిమ్యాల గ్రామ ప్రజలు ఇతర గ్రామాలకు, పట్టణాలకు వెళ్లాలంటే సుమారు ఒక కిలోమీటర్ లేదా రెండు కిలోమీటర్ల దూరంలో గల స్థానిక బస్టాండ్ ఆవరణలోకి వెళ్లి ప్రయాణం చేయడం సమస్యగా మారిందని..ఇట్టి సమస్యలపై జిల్లా స్థాయి రవాణా శాఖ అధికారులు చొరవ తీసుకొని కొడిమ్యాల ప్రయాణ ప్రాంగణాన్ని ఆధునికరించి బస్సులు లోనికి వెళ్లే లాగా చేయాలని..ప్రయాణ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుని అన్ని వసతులు కల్పించాలని మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



# గోదావరిఖనిలో మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.





గోదావరిఖనిలో మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి (కాకా) వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాకా విగ్రహానికి మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నాయకులు కాల్వ లింగస్వామి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ ప్రాంతానికి కాకా చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు. ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త గుర్తెరిగి కాకా అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.మల్లికార్జున్, దీటి బాలరాజు, కార్పొరేటర్లు ముస్తాఫా, అడ్డాల స్వరూప రామస్వామి, దుబాసి మల్లేష్, నాయకులు నాయిని ఓదెలు యాదవ్, కొప్పుల శంకర్, గట్ల రమేష్, యుగంధర్, వెంకట రమణ, యాకూబ్, అనుమ సత్యనారాయణ, అల్లి శంకర్, అనుమాస శ్రీనివాస్ తదితరులున్నారు. కాకా వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహార వితరణ చేపట్టారు. అనంతరం రామాలయంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం నిర్వహించారు. అదేవిధంగా అమ్మ పరివార్ ఆశ్రమ పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, సెక్రటరీ వి.లెల్లప్ప, జోన్ చైర్మన్ కె.రాజేందర్, సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్, ఎస్సీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మినారాయణ, నాయకులు విజయ్, మధు, రాచకొండ కోటేశ్వర్లు తదితరులున్నారు.

## విగ్రహావిష్కరణను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం వద్ద సింగరేణి షెడ్యూల్ కులాల, షెడ్యూల్ ట్రైబ్స్ అసోసియేషన్ 1630/82 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అసోసియేషన్ ఏరియా ఉపాధ్యక్షులు జనగామ నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవంతం చేసిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్, సింగరేణి సిఅండ్ఎండి బలరాం, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, జిఎం డి.లలిత్ కుమార్, ఇతర అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు దుర్గం శంకరయ్య, ఆకునూరు రాజశేఖర్, వడ్డెపల్లి తిరుపతి, దాట్ల ఉమేందర్, జింజర్ల కల్యాణ్, ఆసాల సారయ్య, ముడుసు రమేష్, ఎన్.రంగస్వామి, ఆకునూరు శంకరయ్య తదితరులున్నారు.

## పివి రావు, వెంకటస్వామి వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద గల మాల మహానాడు కార్యాలయంలో పివి రావు, మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల ఎంప్లాయిస్ టీం ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ముక్క సుదర్శన్, మాల మహానాడు రామగుండం నియోజక వర్గ అధ్యక్షులు మాలెం మధు పివి రావు, మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల వెంకట్, నంది నగేష్, అందుగుల రాజేష్, లక్ష్మణ్, కొండా కుమార్, నరేష్, లింగమూర్తి, మర్రి ఐలయ్య, మొండయ్య, దుబాసి సంజీవ రావు, దాసరి కృష్ణ, అందుగుల లింగయ్య, శ్రీకర్, జుంచుపల్లి లక్ష్మినారాయణ తదితరులున్నారు.

## ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ఆర్టీసీ డిపోలో మినీ క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ డ్రైవర్లు డేవిడ్, చిట్టి బాబుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ వేడుకలను చేపట్టారు. ముఖ్య అతిథులుగా డిపో అధికారులు సంధ్య రాణి (ఎంఎఫ్), ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, టిఐటియు లింగయ్య, హెడ్ గార్డ్ ఒలి మొహ్మద్ హాజరయ్యారు. సిఎస్ఐ చర్చ్ సంగ కాపరి రేవ్ లక్ష్మణ్ జాకబ్ యేసు ప్రభువు సందేహాన్ని వినిపించి, అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, ఆకాష్, ముస్తాఖ్, అనిల్, విద్యాకర్, లత, కెకె రాజు, లక్ష్మణ్, సారయ్య, అబ్రహం, స్టీవెన్, తిరుమల, యెహాన్, భూమయ్య, రాంచందర్, టికె స్వామి తదితరులున్నారు.

## హత్య కేసులో ఇరువురి నిందితుల అరెస్ట్

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నేల గ్రామ శివారులో గల గత వారం రోజుల క్రితం జరిగిన హత్య కేసులో ఇరువురు నిందితులైన నేరెళ్ల గోపాల్, గండికోట శేఖర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు స్థానిక సీఐ రాం నరసింహారెడ్డి తెలిపారు. హత్యకు గురైన రాహుల్ సూర్య ప్రకాష్ సింగ్ మృతదేహాన్ని దహనం చేసిన సంఘటన స్థలాన్ని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ ఆధ్వర్యంలో సీఐ రాం నరసింహారెడ్డి, ధర్మపురి, బబగ్గారం ఎస్సైలు ఉదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డిలు పరిశీలించి, ఫోరెన్సిక్ అధికారులతో శవపంచనామా నిర్వహించారు. దర్యాప్తులో భాగంగా ఇరువురి నిందితులను రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## నేడు జిల్లా స్థాయి సిఎం కప్ స్విమ్మింగ్ పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సిఎం కప్ జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలు గోదావరిఖని జెఎన్ఎస్ స్టేడియంలో ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో 10 సంవత్సరాల నుంచి 17 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొనాలని, 50, 100 మీటర్ల ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రస్ట్రోక్, బటర్ఫ్లై, ఇండివిజల్ మిడిల్ విభాగాలలో నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల క్రీడాకారులు ఇన్ఛార్జి పిడి సోమశేఖర్ 8309978003 జడ్పిహెచ్ఎస్ బసంతనగర్, టి.శోభారాణి జడ్పిహెచ్ఎస్ అంతర్గాం, ఎండి.జావేద్ 6304689959, స్విమ్మింగ్ కోచ్ కృష్ణమూర్తి, సారంగపాణిలను సంప్రదించాలని పేర్కొన్నారు

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం ఆస్తి నష్టం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస లో ఆదివారం రోజున ఓ విషాద సంఘటన చోటుచేసుకుంది ఉదయం విద్యుత్ సర్క్యూట్ కారణంగా ఇంటికి మంటలు అంటుకుని ఆ ఇల్లు పూర్తిగా కాలిపోయింది అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు సుమారుగా పది లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్టు సమాచారం వివరాల్లోకి వెళ్తే ఎండెల్లి గంగార్నా ఆదివారం రోజున ఉదయాన్నే మల్లన్న పేటలోని మల్లికార్జున స్వామి దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో సహా దర్శనానికి వెళ్లారు వారు వెళ్లిన కొద్దిసేపటికి ఆ వ్యక్తి ఇంటిలో విద్యుత్ సర్క్యూట్ కారణంగా ఇంటికి మంటలు అంటుకున్నాయి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోనికి తీసుకు వచ్చినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది ఈ సంఘటనతో విద్యుత్ సమస్యలు ప్రాంతంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా కనబడుతున్నాయి ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభావిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు .

## ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురైన బాలిక మృతి

### -వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో బాలిక మృతదేహం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త: డిసెంబర్ 22:

వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన పత్రి దశరథం తిరుపతమ్మలకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఇందులో పెద్ద కూతురు అక్షిత (7) అనే బాలిక గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రెండో తరగతి చదువుతుంది. అయితే గత పది రోజుల క్రితం ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు అక్షిత అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో బాలిక శరీరం మొత్తం తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. గత పది రోజులుగా చికిత్స పొందుతూ బాలిక ఆదివారం మృతి చెందిందని వైద్యులు ప్రకటించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా తమ దగ్గర డబ్బులు లేవంటూ కుటుంబ సభ్యులు దాతల కోసం ఎదురుచూస్తున్నారు.

## జంతువుల వేట కోసం పెట్టిన ఉచ్చుకు యువకుడు బలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



అడవి జంతువులను చంపేందుకు ఏర్పాటుచేసిన ఫినిషింగ్ కరెంటు వైర్ కు తగిలి రాజేశ్వర్‌రావు పేట గ్రామానికి చెందిన ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన రాజేశ్వరరావు పేట గ్రామానికి చెందిన జంగిటి నవీన్ 32 అను అతన్ని అదే గ్రామానికి చెందిన జంగిటి చిన్న నర్సయ్య. జంతువుల వేట కోసమని శనివారం రాత్రి అతని ఇంటికి వెళ్లి అతని తీసుకొని రాజేశ్వరరావు పేట గ్రామ శివారులోని మహాజన్ వెంకటేశ్వర్ కు చెందిన మామిడి తోట వద్ద కు వెళ్లారు. అడవి పందుల కోసం అంతకుముందే నర్సయ్య ఎలక్ట్రికల్ వైరుతో ఫెన్సింగ్ వైర్ కి కరెంట్ షాక్ పెట్టి ఉంచాడు. అది తెలియని మృతుడు జంగిటి నవీన్ అటువైపుగా వెళ్లి ఆ వైరు కాలికి తాకడం వలన అక్కడికక్కడే మరణించాడు. భర్తను ఇంటి దగ్గర నుంచి తీసుకెళ్లి అక్కడ ప్రమాదకరంగా కరెంట్ షాక్ పెట్టి ఉంచిన నర్సయ్య పై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య జంగిటి రజిత ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిలు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ,ఎస్సై అనిల్ సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



స్వాతంత్ర పోరాటంలో అలుపెరుగని పోరాటాలు చేసి ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలను గ్రామ గ్రామాలలో సిపిఐ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని సిపిఐ ఎఐటియుసి నేతలు చెన్న విశ్వనాథం, సుతారి రాములు కోరారు. ఆదివారం రోజున సిపిఐ పట్టణ కార్యవర్గ సమావేశం సి ప్రభాకర్ భవన్లో జరిగింది. ఈ ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ పాల్గొన్నారు సిపిఐ పార్టీలో చేరాలని కోరుతున్న కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం లో పాల్గొనడమే కాకుండా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాలు దళితులు గిరిజనులు మైనార్టీల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసి హక్కులు సాధించిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. ఈ నెల డిసెంబర్ 26న పార్టీ ఉద్భవించి 100 సంవత్సరాలు చేరిన సందర్భంగా జగిత్యాల జిల్లాలోని మండలాల పట్టణ గ్రామాలలో పార్టీని బలోపేతం నికి ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన శతాబ్ది ఉత్సవాల భాగంగా జెండాలు ఎగురవేసి ర్యాలీలు నిర్వహించి ప్రజలకు పార్టీ చరిత్ర తెలియజేయాలన్నారు ఈనెల 31న కమ్యూనిస్టు పార్టీ యోధుడు బీడీ కార్మిక సంఘా నేత స్వర్గీయ కామ్రేడ్ చిలివేరి ప్రభాకర్ 31 వ వర్ధంతి కోరుట్లలో ఘనంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు ఈరోజు జరుగు వలసిన సభ కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడం జరిగిందని 20 25 జనవరి 30, 31న కోరుట్లలో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నేతలు ఎండి మోలానా ముక్రం సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్నం రాధా సాంబార్ మహేష్ అందె రామయ్య సింగం శ్రీహరి కొక్కుల గంగాధర్ రామిల్ల రాంబాబు అందె వంశీకృష్ణ ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు




## క్రీడాకారుల సెలక్షన్

కోరుట్ల, ప్రభాతవార్త :




సీఎం కప్ లో భాగంగా జగిత్యాల జిల్లా స్థాయి ఆర్యా పాట్యా సెలక్షన్ స్థానిక వివేకానంద మినిస్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడలను కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, స్థానిక కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పియిటిపి సెకటరీ అశోక్, జగిత్యాల జిల్లా ప్రెసిడెంట్ నవీన్ కుమార్, సెక్రటరీ కొక్కుల రాజేష్, సంఘ బాద్యులు విజయ్ చూర్, బి. రవీందర్, రాజు, శంకర్, టీ. వేణుగోపాల్, సాయి, శ్రీనివాస్, నవీక్ సినియర్ క్రీడా కారులు పియిటిలు, పిడీలు పాల్గొన్నారు.

# వెంకటస్వామికి భారతరత్న ఇవ్వాలి

### -ఘనంగా కాక వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

పేద ప్రజల ఆశ దీపం స్వర్గీయ గడ్డం వెంకటస్వామి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మాజీ సభ్యుడు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలను నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృ హంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఇల్లు లేని పేద ప్రజల కోసం పోరాటాలు చేసి ఎందరికో నీడను కల్పించిన వెంకటస్వామి ఇంటిపేరే గుడిసెల వెంకటస్వామిగా మారిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ తొలి దశ పోరాటంలోనూ, మలిదశ పోరాటంలోనూ పోరాడి తొలి దశ పోరాటంలో బుల్లెట్ దెబ్బతిన్న వ్యక్తి వెంకటస్వామి అని కొని యాడారు. స్వర్గీయ గడ్డం వెంకటస్వామికి భారతరత్న అవార్డు ఇవ్వాలని జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ, కాకల వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం లో ఆదివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు స్వర్గీయ పివి రావు, దళిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుడిసెల (గడ్డం) వెంకటస్వామి ల వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాలల ఐక్యత కోసం, హక్కుల కోసం పివి రావు ఎంతగానో కృషి చేశారన్నారు. గూడు లేని వారి కోసం గుడిసెలను వేయించి ఆయన ఇంటి పేరుని గుడిసెలగా మార్చుకున్న ఘనత వెంకటస్వామికి దక్కుతుందన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కు వ్యతిరేకంగా గడ్డం వివేక్ వెంకటస్వామి చేస్తున్న పోరాటాన్ని మరువలేమన్నారు. నాటి నుండి నేటి వరకు మాలల అభ్యున్నతి కోసం హక్కుల కోసం పోరాడుతున్న వీరిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు గోరుమంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కంద్ల మైకల్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య ,బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, మగ్గిడి వెంకటి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకే కుట్ర

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త :



రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగానే అమితాషా అంబేద్కర్ గారిపై చేసిన వాక్యాలు నిదర్శనమని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణ మల్లన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించిన బీజేపీ పార్టీ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవహేళన గా మాట్లాడుతూ దిగజారుడు వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను వెంటనే మంత్రి పదవి నుండి తొలగించి పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు ఎవరైనా సహించేది లేదని, వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటిని చెరువులో కలిపేందుకు వినతి

కోరుట్ల రూరల్ , ప్రభాతవార్త:

మండలంలోని కల్లూర్ గ్రామ శివారులో గల డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి నుండి కాలనీకి వచ్చే వరద నీరు చెరువులో కలిపేలా ప్రణాళికలతో తమకు సహాయం చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కు ప్రెస్టేజ్ పార్క్ కాలని వాసుల వినతి పత్రం సమర్పించారు. కల్లూరు గ్రామ శివారులోని ప్రెస్టేజ్ పార్కు కాలనీలో సుమారు 50 కుటుంబాలు రెండు వందల మంది నివసిస్తున్నారని, ఇండ్లలోకి ప్రతి వర్షా కాలంలో పైనుండి గుట్టలు వ్యవసాయ భూముల నుండి ఉధృతమై నటువంటి వరద ప్రవాహం వచ్చి కాలనీ మొత్తం జలమయం అవుతుం దన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఇట్టి ఇబ్బందిని కాలనీవాసు లం దరం ఎదుర్కొంటున్నామని, ఇట్టి వర్షాకాలపు నీటిని చెరువులోనికి మళ్ళిం చడానికి రోడ్డుకు ఇరువైపులా పెద్దదైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి అట్టి వర్షపు నీరుని కాలనీకి రాకుండా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నట్లు తెలిపారు.



## గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులకు పతకాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో ఆదివారం పవన్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో షొటకన్ జపాన్ కరాటే దూ ఇండియా హాన్షు ఇంస్ట్రక్టర్ కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 60 విద్యార్థులు పాల్గొన్నగా, శ్రీనివాస్ రచ్చ బ్లాక్ బెల్ట్ 7 డాన్, జపాన్ డిప్లొమా చీఫ్ ఇంస్ట్రక్టర్, ఎగ్జామినర్ టెక్నికల్ డైరెక్టర్ ఇండియా గ్రేడ్ రిఫరీ మరియు అరుముల్ల పవన్(బ్లాక్ బెల్ట్ 4 డాన్) జగిత్యాల డిస్ట్రిక్ట్ చీఫ్ ఇన్స్పెక్టర్, అబ్దుల్ మోయిజ్ మరియు మాస్టర్ ఆకాష్(బ్లాక్ బెల్ట్ 2 డాన్) పాల్గొన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులకు అబ్దుల్ ముక్సిత్ (బ్లూ బెల్ట్), శైమా మెహీన్ (బ్లూ బెల్ట్), బైరి ప్రభాస్(బ్లూ బెల్ట్), అఫీరా ఖానం(గ్రీన్ బెల్ట్),మొహమ్మద్ అబుజర్(గ్రీన్ బెల్ట్),షేక్ అమన్(గ్రీన్ బెల్ట్), సుశ్రిత్(ఆరంజ్ బెల్ట్), వసీక్(ఎల్లో బెల్ట్) ఫాతిమా(ఎల్లో బెల్ట్) సాధించడం జరిగింది.

## శ్రీ వేద మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత క్యాంపు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:


జగిత్యాల పట్టణం లోని శ్రీ వేద మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో ఆదివారం ఉచిత క్యాంపు నిర్వహించి 250 మంది రోగులకు బిపి షుగర్ మరియు ఇతర జబ్బులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రశాంత్ కుమార్ ఎండి డాక్టర్ శిరీష ఎంబిబిఎస్ శ్రీ వేద మల్టీ స్పెషాలిటీ వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## సి ఎం. కప్ పోటీలకు జె.బి.ఎ.క్రీడాకారులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోని వివేకానంద మినీ స్టేడియం లో ఈ నెల 20 న జిల్లా స్థాయి సి ఎం కప్ బాస్కెట్ బాల్ పోటీల్లో జగిత్యాల బాస్కెట్ బాల్ అసోసియేషన్ క్రీడా కారులు ప్రతిభ కన బర్చి ఈ నెల 27వ తేదీ నుంచి 30వరకు సరూర్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి సి ఎం కప్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు జగిత్యాల బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి, విశ్వ ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్ర మంలో పి డి లు నిరంజన్,రవి కుమార్, కృష్ణ ప్రసాద్, అజయ్, సాగర్, వేణు,రాజు కుమార్,పాల్గొన్నారు.



# భూభారతితో రైతులకు చేరువకానున్న రెవెన్యూ సేవలు

. జగిత్యాల టౌన్ ప్రభాత వార్త
డిసెంబర్ 22:

భూపరిపాలనలో సువర్ణాధ్యాయంగా అసెంబ్లీలో భూ భారతి కొత్త ఆర్వోఆర్ చట్టం 2024 బిల్లు పాస్ కావడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన సీనియర్ సిటీజెన్స్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు మెరుగైన ,నాణ్యమైన రెవెన్యూ సేవలను అందించేందుకు నూతన ఆర్వో ఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు. చట్టాన్ని తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చట్ట రూపకల్పనలో సీసీఎల్ ఏ నవీన్ మిట్టల్, భూ చట్టాల నిపుణులు సునీల్ కుమార్ లు ఎంతో కృషి చేశారన్నారు. చరిత్రలో నిలిచి పోయేలా నూతన ఆర్వో ఆర్ చట్టం ఉందని, రైతుల కోణం నుంచి, ప్రజల, రెవెన్యూ ఉద్యోగుల సంఘ ప్రతినిధుల అభిప్రాయాల మేరకు తయారు చేసిన చట్టం భూ భారతి ప్రతి స్థాయిలో రెవెన్యూ అధికారులు రైతులకు, ప్రజలకు సేవలను వేగంగా అందించే అవకాశం ఉంటుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండు, తెలంగాణ రాష్ట్రంలో ఒకటి ఆర్వో ఆర్ చట్టాలు వచ్చాయని, ఈ మూడింటి కంటే ఇప్పుడొచ్చిన భూ భారతి చట్టం తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తమ అసోసియేషన్ తరపున ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులుబొల్లం విజయ్, పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి. యాకూబ్, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## గెజిటెడ్ హోదా కల్పించాలి

రాయికల్ ప్రభాతవార్త :



భాషాపండితుల పై 2005 లో ఆనాటి ప్రభుత్వం తీసుకవచ్చిన 1/2005 ఆక్ట్ ను రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి స్కూల్ అసిస్టెంట్ హోదా ను వర్తింపజేసి సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ అధ్యక్షులు యం.డి. అబ్దుల్లా అన్నారు. ఆదివారం రాయికల్ మండల కేంద్రము లో గల జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ ను స్వగృహంలో కలిసిన సమావేశం లో యం.డి. అబ్దుల్లా మాట్లాడుతూ 24 సంవత్సరాల సర్వీసు చేసుకున్న ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులందరికి గెజిటెడ్ హోదా కల్పించాలని దీని ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని అన్నారు. పదోన్నతులు రాకుండా మిగిలిపోయిన సుమారుగా 650 మంది భాషాపండితులకు పదోన్నతులు కల్పించాలని అన్నారు. 1927 ఏర్పడిన రాష్ట్రంలోనే అత్యంత సీనియర్ ఉపాధ్యాయ సంఘమైన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు కు ప్రభుత్వ గుర్తింపు హోదా కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశ పెట్టి ప్రాథమిక పాఠశాల ల్లో తెలుగు హిందీ పండితులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కటుకం నరేందర్, చంద సత్యనారాయణ, రాష్ట్ర ప్రతినిధి వంగపల్లి సంపత్ కుమార్, ప్రాథమిక సభ్యులు వేల్పుల స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ ద్వారానే జీవో 317 సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఎస్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్థానికత కోల్పోయి జీవో 317 ద్వారా ఇబ్బంది పడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 సవరణ ద్వారా శాశ్వత పరిష్కారం చూపెట్టవచ్చునని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి .జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం విద్యానగర్లోని స్థానిక ఎస్టియు భవన్లో స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ అడవాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో టి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జీవో 317 ద్వారా ఎందరో ఉద్యోగ ఉపాధ్యాయులు స్థానికత కోల్పోయి ఇతర జిల్లాల్లో శాశ్వతంగా పనిచేస్తామేమో అనే ఆందోళనతో గత మూడు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న తరుణంలో కేవలం స్పౌజ్ వాళ్లకు మాత్రమే పరిష్కారం చూపి మిగతా వాళ్లకు పరిష్కారం చూపకపోవడంతో తలెత్తుతున్న ఇబ్బందుల దృష్ట్యా కేవలం రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ ద్వారా జోనల్ విధానాన్ని మార్చి పాత పది ఉమ్మడి జిల్లాలనే జోనల్ లుగా మార్చడం ద్వారా శాశ్వత పరిష్కారం చూపెట్టవచ్చునని టీ. జీవన్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. 317 జీవో అమలు ద్వారా పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో భవిష్యత్తులో నిరుద్యోగ సమస్య తలెత్తే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టును పాత ఉమ్మడి జిల్లా జోనల్ పోస్టుగా మార్చడం ద్వారా వేలాది మంది ఎస్ జి టి ఉపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు లాభం చేకూరుతుందన్నారు. సిపిఎస్ విధానం అమలులోకి వచ్చే కంటే ముందే నోటిఫికేషన్ విడుదలైనందు న్యాయంగా 2003 డిఎస్సి ఉపాధ్యాయులను పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వానికి సైతం ఆర్థిక అభివృద్ధి చేకూరుతుందని వారు వివరించారు. అప్గ్రేడ్ కంటే ముందు వివిధ కారణాల చేత ఖాళీగా ఉన్న 900 స్కూల్ అసిస్టెంట్ తెలుగు , హిందీ పోస్టులను ఎస్జిటి మరియు భాషా పండితుల ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేసే విధంగా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా విద్యాసంబంధ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్నారని పిలిచి మాట్లాడే సాంప్రదాయంతో చాలా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. మధ్యాహ్న భోజన పర్యవేక్షణ బాధ్యతల నుంచి ఉపాధ్యాయుని మినహాయించాలని, గురుకుల, మైనారిటీ, కేజీబీవీ తదితర సాంఘిక సంక్షేమ హాస్టళ్లల్లో డైట్ చార్జీలు మెనూ ఉన్నట్టే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైతం నాణ్యమైన భోజనం అందేలా డైట్ చార్జీలు పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టియు కోరిన మీదట ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి స్పందిస్తూ సమానమండలిలో ప్రభుత్వ విద్య అందుతున్న ప్రతి విద్యార్థికి గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలు అనే తారతమ్యం లేకుండా ఒకే మెనూ డైట్ చార్జీలు అందేలా ప్రభుత్వానికి సూచిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తన పరిధిలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు మెరుగుపరుస్తున్నందుకు స్టేట్ టీచర్ యూనియన్ జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్ , రాష్ట్ర కార్యదర్శులు సిర్గంచ రవీందర్, పాలెపు శివ రామకృష్ణ, జిల్లా , మండల నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ నెల 15 న జ్యోతి మాథెమాటిక్స్ ఒలంపియాడ్ )2024 నిర్వహించారు. 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు నిర్వహించిన ఈ పరీక్షకు జిల్లాలోని వివిధ ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 2000 పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షల ఫలితాలను విడుదల చేసి అందులో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన మొదటి 3 గురు విద్యార్థులకు నగదు బహుమతులు మరియు తర్వాత స్థానం లో ఉన్న 5 గురు విద్యార్థులకి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మోనిక రావు, అజిత, రజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణ పాదుక పల్లకి రథయాత్రకు ఘన స్వాగతం

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

అయోధ్య రాములోరికి సమర్పించే స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర ఆదివారం జగిత్యాలకు చేరగా స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, హిందూ బంధువులు ఘన స్వాగతం పలికారు. కొండగట్టు గిరి ప్రదక్షిణ సృష్టికర్త శ్రీశ్రీ అత్మారాం మహరాజ్ స్వామి మార్గదర్శనంలో రామరాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నంగి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భాగ్యనగరం నుండి స్వర్ణ పాదుకలను పాదయాత్రగా తీసుకెళ్లి అయోధ్యలోని రామునికి సమర్పించనున్నారు. ఇందులో భాగంగా జగిత్యాలకు చేరుకున్న స్వర్ణపాదుకలకు కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మంగళహారతులతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించి పాత బస్టాండ్ వద్ద వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, కోదండ రామాలయం కమిటీ సభ్యులు, మాతలు వివిధ క్షేత్ర కార్యకర్తలు హిందూ బంధువులు పాల్గొన్నారు.



## అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



కేంద్రమంత్రి అమిత్ షా వాక్యాలను నిరసిస్తూ క్షమాపణ చెప్పాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, సీనియర్ నాయకులు బొల్లి శేఖర్, బొల్లంపల్లి సంపత్ కుమార్, దుమాల గంగాధర్, ఎం ఆర్ పీ స్ జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్, అడ్వకేట్ మహేష్, అర్బన్ మండల గౌరవ అధ్యక్షులు బిరుదుల గంగారాం, దుబ్బ లింగయ్య, దుమాల కిషోర్, శేషిధర్, ఖలీం, సంగెపు ముత్యం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండలంలో నీ రంగపేట గ్రామంలో గ్రామానికి చెందిన దండగుల లవన్ కుమార్ ఆదివారం గృహ ప్రవేశం చేయగా వారి నివాసంలో మాజీ మంత్రి వర్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రవి , మాజీ ఎంపీటీసీ సుధాకర్ , బేర మహేష్, బాస మల్లన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని జగిత్యాల జిల్లా దివ్యాంగుల సంఘ నాయకుడు అస్గర్ మహమ్మద్ ఖాన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. దివ్యాంగులకు ప్రతినెలా పెన్షన్ 6000 ఇస్తామని చేయూత పథకం కింద నాలుగు వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. పెన్షన్లు పెంచే వరకు వికలాంగులు ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేసి హక్కులను సాధించుకుంటామన్నారు. దివ్యాంగుల డిమాండ్ నెరవేర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# వైభవంగా త్రిపడి సహిత అయ్యప్ప మహా పడిపూజ

## అయ్యప్ప పాటలు భజనలతో దద్దరిల్లిన పిన్ని వారి వీధి

## మహా పడిపూజకు 3వేలకు పైగా విచ్చేసిన భక్తులు

## కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్

*వరంగల్ క్రైమ్ డిసెంబర్ 22 (ప్రభాతవార్త):*

వరంగల్ నగరం లోని అయ్యప్ప సుమాంజలి శ్రీ అయ్యప్ప శబరిమలై సేవ పరపతి సంఘం ఆధ్వర్యంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్ దంపతుల చేతుల మీదుగా పిన్న వారి వీధిలో ఫల పుష్ప అలంకరణలో 39వ సారి మహా పడిపూజ త్రిపడి సహిత అన్న ప్రసాద వితరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అయ్యప్ప నామస్మరణం, పాటలు భజనలతో పిన్న వారి వీధి మారుమోగింది. . ఈ సందర్భంగా గురుస్వాములతో కలిసి గందె నవీన్ కుమార్ అయ్యప్ప స్వామి పేటతుళ్ళి ఆడుతూ స్వామి వారిని పడి మండపానికి తీసుకొచ్చి అత్యంత



నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వామికి పంచామృతాలు, వివిధ రకాల పండ్లు, పూలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విచ్చేసి పూజలో పాల్గొనగా వారిని గందె నవీన్ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈ మహా పడి పూజాలో సుమారు 3వేల మంది భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. తదనంతరం అయ్యప్ప స్వాములకు వివిధ రకాల పిండివంటలతో భిక్ష, ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మహా పడిపూజకు సహకరించిన మెడికల్



కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, మార్వాడి సమాజ్, బులియన్ మర్చంట్, పలు వర్తక వ్యాపార సంఘాల ప్రతినిధులకు సభ్యులకు గందె నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, బిజెపి నాయకులు, కార్పొరేటర్లు, వర్తక వ్యాపారస్తుల తోపాటు పెద్ద ఎత్తున భక్తులు నగర ప్రజలు పాల్గొన్నారు

# బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

*నర్సంపేట, డిసెంబర్ 22, (ప్రభాతవార్త*

బాలాజీ టెక్నో స్కూల్లో రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, గణిత శాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచం ఏ రంగంలోను ముందుజ వేయలేదని, దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుందని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఆండ్ర రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో ప్రముఖ భారతీయ గణిత మేధావి రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ ఏ పరిశోధనలకైనా గణితమే ప్రాతినిధ్యం వహిస్తున్నదని, గణితం కృత్రిమ మేధ(ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) బిగ్ డేటా, మెషిన్ లెర్నింగ్, సైబర్ భద్రత, క్రిప్టోగ్రఫీ, వంటి వివిధ రంగాలలో కొత్త పరిశోధనలకు సమస్యల పరిష్కారానికి గణితమే ప్రధానమని, గణితములో సమస్యలను అధికమించి



పరిష్కరించి అన్ని సాంకేతిక రంగాలలో వినూత్న మార్పులు శాస్త్రజ్ఞులు తేవటం జరుగుతుందని, అందుకే గణితం లేకుండా బ్రతుకు గమనమే లేదన్నారు. అందుకే విద్యార్థులైన వీరు గణితంలో అపారమైన పాండిత్యాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితానికి సంబంధించిన అనేక చార్టులు, పజిల్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎండి రియాజుద్దీన్, రామ్మూర్తి, రాజేందర్, రాజు, ఉపేందర్, ఆశ సరిత, అరవిందాచారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో...

నర్సంపేటలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో నేషనల్ మేథమెటిక్స్ డే సందర్భంగా శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్నారు. ఇందులో ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీత్ సాగర్, ఉపాధ్యాయులు రఘు, సతీష్ రెడ్డి, శైలజ సుమిత్ర, జ్యోతి, శ్రీలత, విజయ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు క్విజ్ పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి సంగీత్ సాగర్ అందజేశారు.

నెక్కొండలో...

మండల కేంద్రంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్‌నందు గణిత శాస్త్ర దినోత్సవంను పురస్కరించుకొని భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 137 జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ మాంకాల యాదగిరి రామానుజన్ చిత్రపటానికి టీచర్స్ మరియు విద్యార్థుల సమక్షంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ 22 డిసెంబర్ 1887 సంవత్సరం కోమలతమ్మాల్ కుప్పుస్వామి దంపతులకు జన్మించారు. 26 ఏప్రిల్ 1920 సంవత్సరంలో మరణించాడన్నారు. శ్రీనివాస్ రామానుజన్ అతిచిన్న వయసులోనే అపారమైన మేధస్సుతో ప్రపంచ శిఖరాలపై భారతదేశం కీర్తిని చాటి చెప్పిన మేధావి, దాదాపుగా 3900 గణిత సమీకరణాలను కనుగొన్నాడన్నారు. రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తయారు చేసిన గణిత ఫార్ములాల చార్టులలో నైపుణ్యత కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జి కర్ణాటి ఉష, అడ్మిషన్ ఇంచార్జి కంటే సంధ్యారాణి, టీచర్స్ శ్రీధర్ రాజ్, కళ్యాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో దివ్య పడిపూజ

## -ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించిన దొంతి

*నర్సంపేట, డిసెంబర్ 22, (ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణం యందు ఆదివారం శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో దివ్య పడిపూజ పుష్పాభిషేకంలో ఆలయ చైర్మన్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా దివ్య పడిపూజ నిర్వహణలో ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారి పరివార బృందం నూతన వస్త్రాలు స్వీకరించగా గర్భగుడి యందు మూలవిరాట్టు స్వామివారికి పూజలు నిర్వహించగా స్వామివారి పంచలోహ విగ్రహాన్ని దాత శిరస్సుపై ధరించి పదునేటాంబడిపై ఆసీనం చేయగా అన్న ప్రసాదం దోమకుంట్ల సుమతి సదానందం కూతురు అల్లుడు సౌర యాగం పూజా దాతగా ఉండగా భద్రకాళి వరంగల్ ఆలయం అర్చకులు రామకృష్ణ చార్యులు బృందం యాగాల పూజలు నిర్వహించగా పడిపూజ దాత పూజా విధానంలో అర్చకులు దేవేష్ మిశ్రా బృందం పాల్గొనగా దివ్య జ్యోతులు వెలిగిస్తూ ఆలయ కమిటీ స్థల దాతలు విశిష్ట దాతలు మహారాజ పోషకులు రాజ పోషకులు అన్నదాతలు పాల్గొనగా



స్థానిక ఎమ్మెల్యే ఆలయ కమిటీ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి దివ్య పడిపూజ మహోత్సవం పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించగా దాత శిరస్సుపై స్వామివారి నైవేద్యం శరణు ఘోషతో స్వామివారికి సమర్పించగా

మాలధార స్వాములకు భక్తులకి నైవేద్యం మహాఅన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అవియుక్త్ రెడ్డి, పెండెం రామానంద్, వేముల సాంబయ్య గౌడ్, చింతల సాంబరెడ్డి, నరేందర్, చెన్నూర్ కిరణ్, బానోతు లక్ష్మణ్ నాయక్, ఒర్సు తిరుపతి. కాట ప్రభాకర్, బత్తిని రాజేందర్, ములకల సాంబయ్య, పంబి వంశీకృష్ణ, పేరం రాములు, రూపిక శ్రవణ్ కుమార్, నరేష్, నరసింగరావు, సుమన్, పర్వతమ్మ, రజినిభారతి, రోహిత్, పద్మ, ఆదివారం అన్నదాతలుగా దుబ్బ శ్రీదేవి రమేష్ దంపతుల కూతురు అల్లుడు కల్లూరు నాగజ్యోతి వంశీకృష్ణ జన్మదినం, సింగిరికొండ వీరయ్య అనసూయ జ్ఞాపకార్థం వారి కుమారులు మంద సుమలత రాజు సాయి శంకర్ వైష్ణవి, మల్యాల సోమయ్య జ్ఞాపకార్థం ధనలక్ష్మి వారి కుమారులు తాటికొండ లావణ్య కిరణ్ కుమార్, గంధం సుమన్ రోజా, జూలూరి జ్యోతి రాజేంద్రప్రసాద్, చెక్రం సాంబమూర్తి కమల, మణికంఠ కాన్సర్న్ వరంగల్ దంపతులు మాధవి వేణుమాధవ్, కంది రజిత అనిల్



రెడ్డి, కొండి మల్లేశ్వరి రాము, స్వాతి చందన్, భూపాతి ఉమాదేవి రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైపా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

*ఖానాపురం, డిసెంబర్ 22, (ప్రభాతవార్త*

మండలంలోని బుధరావుపేట తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డెన్ కే.లావణ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మన ప్రేమ క్యాట్కో రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్యావరణవేత్త మరియు వినియోగదారుల ఉద్యమ నాయకుడు ఠాకూర్ రతన్ సింగ్ మాట్లాడుతూ మనకు కావలసిన వస్తువులు గాని సేవలు గాని అన్నీ మనమే సమకూర్చుకోలేము కాబట్టి పరస్పరం సమాజంలోని ఇతరుల నుండి నగదుతోగాని, ఆన్లైన్లో గాని డబ్బులు చెల్లించి వస్తువులను సేవలను పొందుతామన్నారు. ఈ విధంగా పొందిన మనకు వస్తువులలో కల్తీ గాని నకిలీ గాని మోసం గాని అసౌకర్యంగానే జరిగినప్పుడు మనకు ఆ వస్తు సేవలను అందించిన వారు బాధ్యత రహితంగా ప్రవర్తించినప్పుడు మనకు శ్రీరామరక్షగా వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం రక్షణనిస్తుందని భరోసానిస్తుందన్నారు. మనం వస్తువు కొన్నప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని ఆ బిల్లు ద్వారా మనకు జరిగిన నష్టాన్ని మోసాన్ని కన్స్యూమర్ కోర్టు ద్వారా ఒక్క పైసా ఖర్చు లేకుండా 90 రోజులలో తిరిగి పొందవచ్చునన్నారు. ఈ విషయాన్ని అందరూ ఉపయోగించుకోవాలి కానీ ఈ విషయాలు ఎవరికీ తెలియక పోవడం వల్ల మోసాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కాబట్టి విద్యార్థులైన మీరు మూడు తరాలకు చైతన్యపర్చగలరు. మీ తల్లిదండ్రులకు మీ బంధువులకు మీ స్నేహితులకు జరిగే మోసాలను అన్యాయాలను అరికట్టడానికి వినియోగదారుల హక్కులను తప్పనిసరిగా ఉపయోగించుకునేలా అందరికీ తెలుపాలని మరియు భవిష్యత్తులో మీరు కూడా పెరిగి పెద్దవారైనాక కూడా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వినియోగదారుల జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల వినియోగదారుల అధ్యక్షుడు కే.లక్ష్మయ్య, నర్సంపేట వినియోగదారుల అధ్యక్షుడు బి.ప్రభాకర్, జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం, ఓట్ ఆఫ్ థాంక్స్ తెలుపగా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. తర్వాత పాఠశాల తరపున వినియోగదారుల విద్యార్థుల క్లబ్ 30 మందితో ఏర్పాటు చేశారు.



# పుష్ప సినిమాలో చనిపోయిన బాధిత కుటుంబాన్ని ఇంతవరకు పరామర్శించకపోవడం దుర్మార్గం

## వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

*డిసెంబర్ 22, ప్రభాతవార్త బాలసముద్రం :*

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... పుష్ప సినిమాలో చనిపోయిన బాధిత కుటుంబానికి ఇంతవరకు పరామర్శించకపోవడం దుర్మార్గం అని అన్నారు. సినిమా చూడటానికి వెళ్ళిన కుటుంబంలో మహిళా చనిపోతే ఇప్పటి వరకు హీరో కాని నిర్మాత కాని వారిని ఇంతవరకు పరమర్శించక పోవడం దుర్మార్గం. కనీసం హాస్పిటల్ ఉన్న ఆ బాలున్ని దగ్గరరికి కూడా వెళ్ళలేదు బాధితులను వెళ్లి కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదు. మానవత్మం లేని ఇలాంటి వాళ్ళను అరెస్ట్ చేస్తే నీచంగా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారు. ఒక్క పూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖలంత క్యు కడుతున్నారు క్యూ కట్టిన సిని ప్రముఖుల్లో ఒక్కరైన ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు. బాధితులను కలవకపోయినా కూడా కనీస కనీసం కూడా నష్టపరిహారం కూడా చెల్లించలేదు. కేవలం డబ్బు సంపాదించుకోవడానికి ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసుకోవడానికి పది సంవత్సరాల కాలం సరిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రతి పేదవాడికి అందుతుంది. బిఆరెస్ నాయకులను భగవంతుడు కూడా కాపాడలేరు... అసెంబ్లీ లో మాట్లాడమంటే రోజుకో వేషం వేస్తూ పబ్బం గడిపారు మీ అబద్ధాలు ప్రజలు నమ్మరు...మీరు చరిత్ర హీనులిగా మిగిలిపోతారు మాజీ మంత్రి మాజీ పీసీసీ అధ్యక్షులు మాట్లాడిన అఖిలు మాకు ఎంతో బాధ కలుగుతుంది. పొన్నాల లక్ష్మయ్య మీద మాకు అపారమైన గౌరవం ఉంది కానీ ఆయన కాపాడుకోవడం లేదు. దొంగల ముఠాలో చేరి ఈరోజు ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతుంటే ఎంతో బాధ



వ్యక్తం చేసాం, కాంగ్రెస్ పార్టీ లో ఉన్నప్పుడు బిఆర్ ఎస్ పార్టీ గురించి విమర్శించిన పెద్దమనిషి ఈ రోజు అదే పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ ని విమర్శిస్తారా ? గతంలో పలు మార్లు మంత్రిగా నియమించింది మొన్నటి వరకు పీసీసీ అధ్యక్షుడు చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా ?వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయి. ఈ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులను చుస్తేనే అర్థమవుతుంది. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని మీరు బంగారు తెలంగాణా చేస్తానని అప్పుల కుప్పగా మార్చారు. అసెంబ్లీ సమావేశాలు సినిమాలతో పోలుస్తున్నారు... కాంగ్రెస్ వాళ్ళు రైతు రుణమాఫీ చేయరు వీళ్ళ వల్ల కాదు అన్నావు ఈ రోజు రైతు రుణమాఫీ చేయించి చూపించాం. మీరు పది సంవత్సరాల్లో చేయ లేనిది మేము ఒక సంవత్సరంలోనే చేసి చూపించాం ప్రభుత్వం వచ్చి ఏడాది మాత్రమే గడిచింది ఇంకా నా లుగు సంవత్సరాలు ఉన్నాయి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం అసలు సినిమా అప్పుడు చూపిస్తాం. పాప్ కార్న్ పై బిళీగి పెంచిన కేంద్ర ప్రభుత్వం గురించి బీజేపీ నేతలు మాట్లాడాలి. రేవంత్ రెడ్డి మా రియల్ హీరో.. రాబోయే రోజుల్లో అసలు సినిమా చూపిస్తాం. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, మిర్జా అజీజ్జుల్లా బేగ్, కూర వెంకట్, బొమ్మతి విక్రం, డాక్టర్ పులి అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్, సురేందర్, మొహమ్మద్ సమాద్, బాబా భాయి, నల్ల సత్యనారాయణ, ఇనుగుల రాంప్రసాద్, యూసఫ్, గౌస్, గాండ్ల స్రవంతి, కోడిపాక గణేష్, బి.శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది కాలంలోనే కాంగ్రెస్ చేతులు ఎత్తేసి, నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెట్టివేస్తోంది

*డిసెంబర్ 22, ప్రభాతవార్త బాలసముద్రం*

;గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించాం, ప్రతీ పండుగను ప్రజలు సుఖసంతోషాలతో కుటుంబసభ్యులతో ఆనందంగా గడిపేలా, కానుకలు అందేజేశాం, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందిపెడుతోంది తప్ప వారికి మేలు చేయడం లేదు, మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతోంది. లగచర్లలో రైతుల భూములను లాక్కొంటోంది, హైడ్రా పేరుతో కూల్చివేతలు, హైదరాబాద్ ప్రతిష్టను దిగజార్చే చర్యలు చేస్తోంది, కొత్తగా సినిమా ఇండస్ట్రీని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోంది రైతులు, ప్రజల పక్షాన పోరాడుతుంటే కేసులు పెడుతోంది ప్రభుత్వ విధానాలపై పోరాటం చేస్తాం మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య గారు మాట్లాడుతూ... మీకు మీడియాలో ఉన్నవారికి ప్రత్యేకంగా చెప్పేది లేదు... శాసనసభలో ఎప్పుడు ఎం మాట్లాడుతున్నారో తెలియట్లేదు... ప్రజల విషయాలు, సమస్యలపై స్పందించే సమయంలో రాజకీయం చేయటం కరెక్ట్ కాదు... నిన్నటి అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు నేడు ప్రతికల్లో ప్రముఖంగా వచ్చాయి... అప్పుల కుప్పలు అని హెడ్డింగ్‌లు వచ్చాయి... మరి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం తరువాత విజయోత్సవాలు చేసుకున్నారు... మరి ఇప్పుడే రాష్ట్ర ఆర్థిక స్థితి గుర్తుకు వచ్చిందా? 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు...నేను మీడియా ముఖంగా 3 ప్రశ్నలు అడగదల్చుకున్నా... మొదటి ప్రశ్న కేసీఆర్ గారు అమలు చేసిన సంక్షేమ పథకాలను తిరిగి ప్రజలకు అందిస్తారా..? రెండో ప్రశ్న మీరు ఇచ్చిన 6 గ్యారంటీ అమలు చేస్తారా మూడో ప్రశ్న మీరిచ్చిన గ్యారెంటీలు, హామీలు అమలుకు ఎంత డబ్బులు అవసరమో మీరు చెప్తారా... రాష్ట్ర ఆర్థిక స్థితి గురించి మాట్లాడుతున్న మీరు... ఇటీవల మూసీ ప్రక్షాళన అన్నారు.... ఆ కార్యక్రమం మీరు మ్యానిఫెస్టోలో లేదు... అయితే మూసీ ప్రక్షాళన పేరుతో 24 లక్షల ఇండ్లు కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. కూల్చివేతలు, నూతన నిర్మాణాలు, విద్యుత్, ఇతర అన్ని ఖర్చులు కలిపితే ఒక లక్ష అరవై వేల కోట్ల



రూపాయలు ఖర్చు అవుతుంది... మరి అంత బడ్జెట్ ఉందా... అదనం ఖర్చు ఎక్కడి నుండి తెస్తారు... హామీలు అడిగితే అప్పులు అంటున్నారు... ఇంగీతం, బుద్ధి, ఆలోచన, జ్ఞానం ఉండే మాట్లాడుతున్నారా... ప్రభుత్వం తీరును గమనించండి జరుగుతున్న పరిణామాలు... మీరు ఇచ్చిన హామీలు వాటికి అయ్యే ఖర్చు ఎంతనో తెలియనిది కాదు, ప్రజలను మోసం చేసేలా వాగ్దానాలు ఇచ్చి ఇప్పుడు ఆగం చేస్తున్నారు 29 రాష్ట్రాలలో మెరుగైన ఆదాయం మన రాష్ట్రానిదే... రాష్ట్ర సంపద కు అప్పుకు ఎంత తేడా ఉందో అసలు తెలుసా మీకు... రాష్ట్ర ఆదాయం పెరిగింది, . ఒకరిపై నిందలు వేస్తే నమ్మేలా ఉండాలి... ఈ మహానుభావుడు అదాని గురించి మాట్లాడటం నవ్వు తెప్పిస్తోంది అదానీ 100 కోట్లు ఇస్తే ఆయన చేసిన పాపాలు పోతాయా... ఇంకో కాంట్రాక్టర్ గురించి మాట్లాడాడు... 200 కోట్లు ఇవ్వగానే మంచోడు అయ్యాడు... మీకు ఏమైనా సిగ్గు ఉందా... అదానీపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తుంటే... రేవంత్ ధర్నా చేశాడు.. గవర్నర్‌ను కలిసాడా... రాష్ట్ర పర్యటనకు వచ్చిన రాష్ట్రపతికి ఫిర్యాదు చేశాడా... చరిత్ర ఎప్పుడు మారదు... రాముడు ఎవరో... రావణుడు ఎవరో ప్రజలకు తెలుసు మంచి ఎవరు చేశారో, మంచి వైపు ఎవరు నిలిచారో తెలుస్తోంది.. లగచర్ల ఘటన ద్వారా రావణ చర్యలు ఎవరివో స్పష్టం అయ్యాయి. కేసీఆర్ అంటే తెలంగాణ తెలంగాణ అంటే కేసీఆర్ నేను మొదటి తరం తెలంగాణ ఉద్యమంలో ఉన్నాను... విశాలాంధ్ర వద్దు తెలంగాణ ముద్దు అని నినాదం ఇచ్చాము..

# అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే

*.శాయంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఖండించారు. ఆదివారం శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటుచేసిన నిరసనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను ఉద్దేశించి పార్లమెంటులో అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అని పదే పదే ప్రస్తావించడం కంటే, అందుకు బదులుగా ఏదైనా దేవుణ్ణి స్మరించుకుంటే స్వర్గం దొరుకుతుందని మాట్లాడటం దేశ ప్రతిష్టతకు మంచిది కాదని అన్నారు. వెంటనే వారి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. అనంతరం 19 మంది సీఎంఆర్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం రైతు వేదికలో ఉచిత వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, ఏవో గంగాజమున, ఎంపిఓ బి. రంజిత్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్ల చక్రపాణి,బాసాని చంద్రప్రకాష్,దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, మారపల్లి కట్టయ్య, రాజేందర్, జంగారెడ్డి, వినుకొండ శంకరాచారి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి

*ప్రభాతవార్త రాయపర్తి డిసెంబర్ 22*

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ఆదేశాల మేరకు.రాయపర్తి కేంద్రంలో గారే బిక్షపతి గారి తమ్ముడి కుమారుని పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుతేది: 22/12/2024 వరంగల్ జిల్లా: రాయపర్తి మండల కేంద్రంలో గారే బిక్షపతి గారి తమ్ముడు గారే రఘుపతిదీప గార్ల కుమారుడు సంజయ్ రామస్వామి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న.... కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ మండల ముఖ్య నాయకులు



ఉల్లెంగిల నర్సయ్య, ఐత సాంబయ్య, గారే ఉప్పల స్వామి శీది సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్ల య్య కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్, మాజీ ఉప సర్పంచ్, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎండి మహమూద్ రాయపర్తి గ్రామ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్ మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లా రెడ్డి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఉబ్బని నవీన్ మండల, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైంది

*డిసెంబర్ 22, ప్రభాతవార్త బాలసముద్రం*

: హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ।విగిగేది ఆశా వర్కర్స్ యూనియన్ మొదటి వా ర్షికోత్సవంజరిగింది.।విగిగేది అను బంధ సంఘం ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మైముదా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు మరియు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి గారిని ఆశా వర్కర్లు శాలువాతో సన్మానించారు. అనతరం మొదటి వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైందని



అన్నారు . గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య ఆరోగ్య సేవల ఒదించేందుకు ఆశాలు మూల స్తంభాలుగా నిలుస్తున్నారన్నారు. వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు మీకు ఏ సమస్యలు ఉన్నా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లను అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ।విగిగేది జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆశావర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూర వెంకట్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

*.శాయంపేట, డిసెంబర్ 22,ప్రభాతవార్త*

:మండల కేంద్రానికి చెందిన బాసాని కైలాసం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మార్కండేయ, రవిపాల్, మారపెల్లి కట్టయ్య, లక్ష్మీనారాయణ, రాము పాల్గొన్నారు.

# అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**కొణిజర్ల డిసెంబర్ 22 ప్రభాత వార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత పేద, దళిత, గిరిజన,మైనార్టీలు బలహీన వర్గాల ప్రజల ఆరాధ్య దైవం అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని భారత పార్లమెంట్ సాక్షిగా అవమానించిన హోం మంత్రి అమిత్ షాను మంత్రివర్గము నుంచి వెంటనే భర్త రఫ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ యర్ర బాబు డిమాండ్ చేశారు.ఆదివారం కొణిజర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ భారత దేశ 150 కోట్ల సకల జనుల అన్ని వర్గాల ఆరాధ్య దైవం అయిన అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది కార్తిస్తున్న మహానీయుడిని బిజెపి ప్రభుత్వంలో అమిత్ షా నియంత లా వ్యవహరిస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చి,మనుధర్మాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

## కాక సేవలు మరువలేనివి

### - కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కేంద్రమంత్రి జి. వెంకటస్వామి(కాక) కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి అని కాంగ్రె



స్పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఆదివారం మాజీ మంత్రి జి .వెంకట స్వామి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కౌన్సిలర్ మర్రి సహదేవ్, కోఆప్షన్ మార్గం గంగాధర్ , మాధవరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, పూదారి నర్సాగౌడ్ ,చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, పిప్పర రాజేష్, శ్రీనివాసరావు, వెంకట్ ,జాజాల రాజ్ గోపాల్, జాకీర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

**మల్లాపూర్, ప్రభాతవార్త:**
బిజెపి మండల ఇన్చార్జి వడ్డేపల్లి శ్రీనివాసన్ మెట్పల్లి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మానాల అశోక్ 46 అనే వ్యక్తి ఇటీవల దుబాయి బస్సు ప్రమాదంలో మృతిచెందగా..ఆయన కుటుంబానికి మండల బిజెపి ఇన్చార్జి వడ్డేపల్లి శ్రీనివాస్ 50 కేజీల బియ్యం నిత్య వసర సరుకులు ఆదివారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాసన్ మండల కేంద్రానికి చెందిన దొంతి నంబరాష్ , రంద్ర రాంప్రసాద్ ,మోర సతీష్, బద్ది శ్రీనివాస్, మానాల శ్రీనివాస్, కిష్టయ్య, నారాయణ, తదితరులు ఉన్నారు.



## అటవీ భూముల ఆక్రమణపై చర్యలకు డిమాండ్

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**
మెటుపల్లి మండలం లోని ఆత్మకూర్ అటవీ ప్రాంతంలో అటవీభూముల్లో చెట్లు నరికి ,గుట్టలు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని, అటవీ భూములను రక్షించాలని ఆత్మకూర్ గ్రామస్తులు ఆదివారం అటవీశాఖ అధికారులను కోరారు. ఈ అటవీ ప్రాంతం గత కొన్ని నెలలుగా చదును చేస్తున్నా అటవీ శాఖ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, దీంతో గ్రామస్తులు అంతా ఏకమై అటవీశాఖ బీట్ అధికారి,పోలీసులను చదును చేసిన అటవీ భూముల వద్దకు తీసుకెళ్లారు.కాగా చదును చేసిన అటవీ భూముల్లో విద్యుత్ పోల్ లు వేసి తీగలు లాగారని గ్రామస్తులు తెలిపారు.ఇకనైనా అటవీశాఖ అధికారులు అటవీ భూములను కాపాడాలని,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**భీమారం, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చింతకింది లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శిగా మార్గం మహేష్, ఉపాధ్యక్షులుగా పుల్లూరి దేవయ్య, ఎండి రహీం, సహాయ కార్యదర్శిగా చిరుమల్ల వజ్రా లింగం, ప్రచార కార్యదర్శిగా కుందారపు ప్రభాకర్, కోశాధికారిగా వెలుమలపల్లి చిరంజీవి, గౌరవ అధ్యక్షులుగా ఎండి అఖిల్, నోముల నరసింహారెడ్డి ఎద్దులాపురం దయాకర్, ముఖ్య సలహాదారులుగా మిన్నేని చంద్రప్రకాష్ రావు ,బండ్ల కిషన్ లను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు.



## ఏడాది పూర్తయిన అమలు కానీ హామీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
కాంగ్రెస ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఇప్పటి వరకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ అన్నారు. డివైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరిఖనిలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేంత వరకు నెలకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్‌లో పొందుపరిచిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక పరిశ్రమల్లో మొదటి ప్రాధాన్యతగా ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన తరువాతే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అనంతరం 13 మంది సభ్యులతో కూడిన గోదావరిఖని పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివైఎఫ్ఐ గోదావరిఖని పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగ అంబాల శంకర్, అట్ల శివ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సందీప్, శివ వర్ధన్, శేఖర్, తాజ్, నవీన్, రవి, కృష్ణ, సాయి తదితరులున్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ

### ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**
ˇరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ క్రీడాకారులు అన్ని పోటీలలో పై చేయి సాధించడం చాలా గొప్ప విషయమని,వారి స్ఫూర్తి క్రీడా రంగానికి



మార్గదర్శకమని ఉమ్మడి మెదక్ నిజామాబాద్ అదిలాబాద్‌కరీంనగర్ పట భద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.. ఆదివారం కరీంనగర్ లో డా.బి.ఆర్.అంబేద్కర్ క్రీడా ప్రాంగ ణంలోని ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులకు సొంత నిధులతో క్రీడా దుస్తులు సమకూర్చి పంపిణీ చేసి ఫ్రెండ్లి టోర్నమెంట్ ను ప్రారంభించి, శుభాభినందనలు ఆయన తెలియజేశారు. రానున్న ఎన్నికలలో విజయం వైపు పయనించే విధంగా కృషి చేస్తామని క్రీడాకారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు గుంటపల్లి స్వామి,రవీందర్ రెడ్డి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చైర్మెన్, వైస్ చైర్మెన్లకు సన్మానం

**భీమారం, ప్రభాతవార్త :**
వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లను టిపిసిసి గల్ఫ్



కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ కథలాపూర్ మండల అధ్యక్షులు కాయితి నాగరాజు, కథలాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, పసునూర్ సర్పంచ్ లచ్చు నాయక్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ గార్లు పాల్గొన్నారు.

## దొంగ మల్లన్న ను దర్శించుకున్న మాజీమంత్రి

**గొల్లపల్లి ప్రభాతవార్త :**
దొంగ మల్లన్న జాతర ఉత్సవాల సందర్భంగా ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి నిలువెత్తు బంగారంతో తులాభారం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.ముందుగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలందర్,వైఎస్ ఎంపిపి ఆవుల సత్యం,ఫాక్స్ చైర్మన్ గందే వెంకట మాధవరావు,ఫాక్స్ డైరెక్టర్ కచ్చు కొమురయ్య, మాజీ ఎంపీటీసీ గోస్కుల రాజన్న, మాజీ సర్పంచ్లు సిద్దంకి నర్సయ్య,అలిశెట్టి రవీందర్, బలబత్తుల కిషన్,మాజి ఉపసర్పంచ్లు మారం రాజశేఖర్, ఎడమల మల్లారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కాంపల్లి హనుమాండ్లు,గ్రామ శాఖ అధ్యక్షుడు బండి విజయ్,బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు అవారి చందు,మాజీ ఎంపీటీసీ భీమ సత్తన్న,సిద్దెంకీ మల్లారెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు సల్లూరి శోభన్ గౌడ్,కూన రాజేందర్,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పాదం రమేష్,రమేష్,రత్నం,నాయకులు బొయపోతు గంగాధర్, బొయపోతు వనిత,చిట్టి తదితరులు పాల్గొన్నారు.



## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న మంత్రి పొన్నం

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:**
పట్టణంలోని విదిత్ రెడ్డి గార్డెన్ లో హైదరాబాద్ కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కుమారుని శుభ కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అనుదీప్ కుమారున్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఏడీఈ దురిశెట్టి మనోహర్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు, పూదరి నర్సాగౌడ్, అల్లూరి మహేందర్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్ ,నాయిని సురేష్, షేక్ మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు .



## భక్తజన సంద్రమైన మల్లన్న పేట

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**
దొంగ మల్లన్న జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . బెల్లంతో బోనం అండి మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ అర్చకులు రాజేంద్రశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు జాతరలో తప్పిపోయిన ఇద్దరు పిల్లలను పోలీసులు వారి తల్లిదండ్రులకు అప్పగించారు గొల్లపల్లి వెలగటూర్ ఎస్సై లు చిర్ర సతీష్,ఉమా సాగర్, కానిస్టేబుల్ సంపత్ మరియు పోలీస్ సిబ్బంది కి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలి పారు. స్వామివారికి టిక్కెట్లు ఇతరముల ద్వారా డెబ్బై వేల ఆదాయం వచ్చి నట్టు ఈవో విక్రమ్ గౌడ్, ఫౌండర్ ట్రస్టి కొండూరి శాంతయ్య లు తెలిపారు భక్తులకు ఇబ్బందులు కాకుండా వివిధ శాఖల అధికారులు పర్యవేక్షిస్తున్నారు

# నూతన కళా క్షేత్రానికి గద్దర్ పేరు పెట్టాలి

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

ప్రజాయుద్ధ నౌక గద్దర్ చేసిన త్యాగం అజేయమైందని కవులు కళాకారులు, మేధావులు కొనియాడారు. గద్దర్ గళం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కవులు, కళాకారుల ఆత్మీయ సమావేశం గజ్జల స్వామి అధ్యక్షతన ఆదివారం ఒక ప్రైవేటు హోటల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గద్దర్ గళం ఫౌండర్ కొల్లూరి సత్తయ్య మాట్లాడుతూ దేశ సాంస్కృతిక రంగంలో గద్దర్ పోషించిన పాత్ర విలువైనదని గుర్తు చేశారు. ఆ మహనీయుని సాంస్కృతిక వారసత్వాన్ని రేపటి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని గుర్తు చేశారు. అందుకోసమే గద్దర్ గళం సంస్థ తెలంగాణ 10 జిల్లాలలో గద్దర్ విగ్రహాలు ఏర్పాటు కార్యక్రమాన్ని తలకెత్తుకుందని గుర్తు చేశారు. అందులో భాగంగా వచ్చే నెల 31న గద్దర్ జయంతి రోజు ఆయన విగ్రహాన్ని కరీంనగర్ గడ్డమీద ఏర్పాటు చేయనున్నట్టు తెలియజేశారు. అలాగే కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న కళాక్షేత్రానికి గద్దర్ పేరు పెట్టాలని ఈ సందర్భంగా కొల్లూరి సత్తయ్య డిమాండ్ చేశారు. సీనియర్ నాయకుడు కొరవి వేణుగోపాల్ మాట్లాడుతూ గద్దర్ తెలుగు సమాజంలోనే కాదు యావత్ దేశంలోనే ఎంతో ముఖ్యమైన వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. ఆయన పాటలు నేటికీ ప్రజల నోళ్లల్లో సజీవంగా ఉన్నాయని వాటిని ఉదాహరణ సహితంగా పాడి వినిపించారు. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయడం శుభసూచకమని నిర్వాహకులని అభినందించారు. గద్దర్ కు కరీంనగర్ నేలకు విడదీయరాని సంబంధం ఉందని యాది చేసుకున్నారు. ఆయన ప్రభావంతో ఎంతోమంది కళాకారులు ఎదిగి వచ్చారని గుర్తు చేశారు. అనంతరం ప్రముఖ కవి రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, గద్దర్ గళం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ తెలుగు నేల మీద ఎన్నో ఉద్యమాల్లో గద్దర్ పాటలు పోషించిన పాత్ర మరువలేనిది అన్నారు. అందుకే ఆయన జ్ఞాపకంగా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేస్తూ గద్దర్ గళం ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగా గతంలో హైదరాబాద్ శివారులోని తెల్లాపూర్ తో పాటు అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరులో వేలాది మందితో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ప్రముఖ నాయకుడు రాములు, అజయ్, మార్వాడి సుదర్శన్, కవులు కళాకారులు ,అసిస్టెంట్ ప్రొఫెసర్ బూర్ల వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు జాదవ్, జన్నారం శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు



# అస్త్ర కన్వెన్షన్,ది కాప్ కెఫేలను ప్రారంభించిన డీజీపీ

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్ర కన్వెన్షన్ సెంటర్, ది కాప్ కెఫే లను ఆదివారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ప్రారంభించారు. కరీంనగర్ పోలీసుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యల్లో భాగంగా వాటిని ఏర్పాటు చేశామన్నారు. అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన అస్త్ర ఏసి కన్వెన్షన్ సెంటర్ మరియు ది కాప్ కెఫెలు అధికారులకు, సిబ్బందికి అత్యంత తక్కువ ధరల్లో అందించేలా చర్యలు తీసుకున్నందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నగరం నడిబొడ్డున గల కమిషనరేట్ కేంద్రంలో 1100 గజాల స్థలంలో 6500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్మించామన్నారు.ఈ హాలును సిబ్బంది కుటుంబ శుభకార్యాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా రోజు వారి విధుల్లో నిత్యం బిజీగా వుండే పోలీస్ అధికారులు, సిబ్బందికి అత్యంత నాణ్యతతో కూడిన ఆహారం, స్నాక్స్ , అల్పాహారం అందించేలా 4000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ది కాప్ కేఫ్ ని నిర్మించామన్నారు. ఈ రెండింటిని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నిర్మించామని తెలిపారు. సోమవారం నుంచి ఈ రెండు కరీంనగర్ పోలీసులకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఐజి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, అన్ని విభాగాల అధికారులతో పాటు సీపీఓ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.







# సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఎం పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలో ముకుంద లాల్ మిశ్రా భవన్ లో రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కష్టజీవుల పక్షాన నికరంగా నిలబడుతూ, రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభలను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ మహాసభల్లో మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన ప్రజా ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకుంటామన్నారు. ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారథి, కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రజలు సమస్యల్లో ఉన్న అక్కడి ప్రజల పక్షాన నికరంగా నిలబడేపోరు కెరటం సిపిఎం పార్టీ అన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను, నయా ఉదారవాద విధానాలను చాలా వేగంగా అమలు చేస్తుందన్నారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుందన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలను పెంచుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ రోజు వారి వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యుడు బతకలేని దుర్భరస్థితిలోకి ప్రజలను నెట్టివేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు. తెలంగాణలో ప్రజల మధ్య మతపరమైన విభేదాలను పెంచేందుకు బిజెపి,ఆర్ఎస్ఎస్ లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని ప్రజలు ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి సమస్యలతో సతమతం అవుతుంటే ప్రజల అసంతృప్తి వారికి వ్యతిరేకంగా మారకుండా మతోన్మాదాన్ని, కులోన్మాదాన్ని రెచ్చగొడుతుందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దళితులు ఆదివాసీలు, మహిళలు మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి మతం పేరుతో, కులం పేరుతో విద్వేషాలు పెంచుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఇంకా అమలు చేయాల్సినవి ఉన్నాయన్నారు. రైతులు కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తాత్సారం చేస్తుందన్నారు. మతోన్మాదం పై అవకాశవాద వైఖరితో వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థి యువజన మహిళా వృత్తిదారులు వ్యవసాయ కూలీలు రైతులు అసంఘటితరంగ కార్మికులు,మధ్య తరగతి ఉద్యోగులు మైనార్టీలు అన్ని రంగాల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారథ్యం వహించి సిపిఎం ముందుకు నడుస్తుందని తెలిపారు...నాటి నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన, కష్టజీవుల పక్షాన దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్నది ఎర్రజెండానే అన్నారు.రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా నిలవనున్న ఈ మహాసభలను జయప్రదం చేయాలని, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వర్ణ వెంకట రెడ్డి, గిట్ల ముకుంద రెడ్డి, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యుడు ఎడ్లరమేష్, నాయకుడు జి తిరుపతి నాయక్, గజ్జల శ్రీకాంత్, సందేశ్, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## పారమితలో వార్షిక క్రీడోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో " ఫామ్ జామ్ ఫామిలి ఫన్" అనే పేరుతో వార్షిక క్రీడోత్సవాలను పాఠశాలల అధినేత ఇనుగంటి ప్రసాదరావు క్రీడాజ్యోతి వెలిగించి ఆదివారం ప్రారంభించారు.ఈ సంధర్భంగా తల్లిదండ్రులకు, అమ్మమ్మలకు, నానమ్మలకు, తాతయ్యలకు మనోల్లాసానికి ప్రత్యేకంగా ఆటలను రూపొందించి పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో తల్లిదం డ్రులు ,అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అలాగే విధ్యార్థులు చేసిన కవాతు, కర్రసాము,పిరమిడ్స్ విన్యాసాలు,విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద రావు మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఆనందాన్ని కలుగజే స్తాయన్నారు. విద్యార్థులు నిత్య జీవితంలో క్రీడలకు ప్రత్యేక సమయాన్ని కేటాయించాలని హితోపదేశం చేశారు. పోటీలలో గెలుపొందిన వారికి డాక్టర్ ప్రసాద రావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్ర మంలో పాల్గొన్న విధ్యార్థిని విధ్యార్థులను తల్లిదండ్రులను చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు,రాకేష్,ప్రాచీ, హనుమంతరావు, ప్రసాద్, రమణ ,ప్రధానోపాధ్యాయుడు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.






# ఛలో కరీంనగర్ మాదిగల ఐక్య సంక్షేమ సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

### రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య

*హుజురాబాద్/జమ్మికుంట, ప్రభాత వార్త:*

రేపు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస హోటల్ లో జరగబోయే మాదిగల ఐక్య సంక్షేమ సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య పిలుపు నిచ్చారు. పార్టీలకు, సంఘాలకు అతీతంగా మాదిగ జాతి మొత్తాన్ని ఒకే వేదిక మీదకు తీసుకురావాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సమావేశానికి అన్ని పార్టీలలోని నాయకులు, అన్ని సంఘాలలోని నాయకులు మాదిగ జాతి బిడ్డలందరూ ఒకే వేదిక మీదకు వచ్చి జాతి యొక్క ఐక్యతను చాటుకొని భవిష్యత్తులో అభివృద్ధిని చేసుకునే దిశగా కలిసి ముందుకు సాగాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద కులంగా ఉన్నప్పటికీ ఐక్యత లేని కారణంగా నేడు అనేక రంగాల్లో అవమానాలు ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సంఘాన్ని అందరం కలిసికట్టుగా ముందుకు తీసుకపోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి పెద్దపీట వేయాలి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్‌లను కలిసి కమలాపూర్ మండల కేంద్రంలోని తీగల బావి వద్ద గల హనుమాన్ గుడి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కమిటీ సభ్యులు, నాయకులకు ఆలయ అభివృద్ధి ప్రణాళికలు, అవసరాలను వివరించే వినతి పత్రంను నాయకులకు అందజేశారు. వారు సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జనార్దన్, రమేష్, రంజీత్, రాజేష్ కుమార్, కిషోర్, అరుణ్ కుమార్, కిట్టు, అఖిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. కమిటీ సహకరించి ప్రోత్సహిస్తున్న నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమిత్ షా వ్యాఖ్యాలను ఖండించిన జేడీఎస్ నేత వాసు వడ్లూరి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను వ్యంగంగా మాట్లాడిన తీరును జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్రంగా ఖండించారు. ఆయన ఆదివారం హుజురాబాద్ పట్టణంలో మాట్లాడుతూ.... రాజ్యసభలో ఎటువంటి పరిణామాల పరిస్థితుల్లో అమిత్ షా మాట్లాడినప్పటికీ ఈ దేశ మెజారిటీ ప్రజల ఆరాధ్యుడు అంబేద్కర్ పేరును పదేపదే అవమాన కరంగా మాట్లాడడం ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు అనుభవిస్తూనే వ్యతిరేకిస్తున్నారంటే రాజ్యాంగ మనుగడకు ప్రమాదమే అని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. అంబేద్కర్ ను అవమానిస్తే సహించేది లేదని, దేశ ప్రజలకు బేషరతుగా అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో




రాజ్యాంగ నిర్మాతను అవమానించిన పార్టీలకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. బిజెపి అధిష్టానం అమీషా ను వెంటనే సస్పెండ్ చేయాలని, కేంద్ర మంత్రి పదవి నుండి కూడా భర్తరఫ్ చేయాలని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బిఎం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి సమ్మయ్య, బీసీ సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, మాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్ సారయ్య, మొలుగురి కొమురయ్య, సొల్లు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని పిడిఎస్‌యు (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఐక్యత) ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అన్నారు. రాష్ట్రంలో సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు సమ్మె బాట పట్టారని, పిఎఫ్, ఈఎస్ఐ లాంటివి లేనే లేవు, హెల్త్ కార్డులు, ప్రమాద భీమా, న్యాయబద్ధంగా రావలసిన రక్షణ పథకాలకు కూడా రావడం లేదని అన్నారు. వీరి సమస్యలు పరిష్కారం కావాలంటే (సర్వ శిక్ష అభియాన్) విద్యా శాఖలో విలీనం చేయాలని, అందరిని రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం, బేసిక్ పే నిర్ణయించాలని, ఈఎస్ఐ పిఎఫ్ వైద్య తదితర సౌకర్యం కోసం ఈ సందర్భంగా డిమాండ్




చేస్తున్నామని అంగడి కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు రామ్ చరణ్, నార్ల ఆకాష్, నార్ల శ్రీజస్, సన్నీ, విద్యార్థిని తల్లిదండ్రులు లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాడుకలోకి రాని డార్మెటరీ హాల్

### ఆరుబయటే విద్యార్థుల భోజనాలుబాలురఉన్నతపాఠశాలలో పరిస్థితి

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

అసంపూర్తిగా ఉన్న నిర్మాణంతో డార్మెటరీ హాల్ ఉపయోగంలోకి రాకపోవడంతో విద్యార్థులు ఆరుబయటనే ఎక్కడపడితే అక్కడ భోజనాలు చేయాల్సిన పరిస్థితి గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలలో నెలకొని ఉంది. మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద ప్రభుత్వ నిధులతో మంజూరైన ఈ డార్మెటరీ హాల్ నిర్మాణం తుదిదశకు చేరి నిలిచిపోయింది. హాల్ చుట్టు రక్షణగా జాలీ ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆ పనులు జరగకపోవడంతో దానిని ఉపయోగంలోకి తేకుండా అలాగే ఉంచారు. కాగా మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు పాఠశాల మైదానంలో ఎక్కడపడితే అక్కడ కూర్చొని భోజనాలు చేస్తున్నారు. క్రమశిక్షణలేని పరిస్థితి చోటు చేసుకుంటున్నది. ఈ డార్మెటరీ హాల్ పక్కనే ఉన్న కిచెన్ షెడ్డును కూడా వంట చేయడానికి ఉపయోగించకుండా హాల్‌కు దూరంగా తరగతి గదుల సమీపంలో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారు. అసంపూర్తి దశలో ఉన్న డార్మెటరీ హాల్‌ను పూర్తి చేయించే దిశగా అధికారులు దృష్టి సారించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలిసింది. పైగా తమకు చేసిన వరకే బిల్లులు రాలేదని నిర్మాణ భాధ్యులు చెపుతున్నట్లు ఉపాధ్యాయులు అంటున్నారు. డార్మెటరీ హాల్ మాటేమో గాని అప్పుడప్పుడు సమావేశాలకు, ఇతర పాఠశాల కార్యనక్రమాలకు మాత్రం ఈ హాల్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తున్నది. కాగా మధ్యాహ్నభోజన సమయంలో హాల్ ఉండి కూడా విద్యార్థులు ఆరుబయట భోజనం చేయడంపై హెచ్ఎం సదాశివను ప్రశ్నించగా హాల్ అసంపూర్తిగా ఉన్నందువల్లనే దానిని ఉపయోగించడం లేదని తెలిపారు. . డార్మెటరీ హాల్‌ను ఉపయోగించకున్నా మధ్యాహ్నభోజన సమయంలో విద్యార్థులను ఒక క్రమశిక్షణగా కూర్చోపెట్టి భోజనాలు చేయించాల్సిన అవసరం కూడా పాఠశాల వర్గాలకు ఉందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా అసంపూర్తి దశలో ఉన్న డార్మెటరీ హాల్ పనులు వెంటనే పూర్తి చేయించి దానిని ఉపయోగంలోకి తెచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# హుజూరాబాద వార్త



## మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య కు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పరామర్శ

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



జమ్మికుంట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య సోదరుడు పొనగంటి బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకోని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బల్మూరి వెంట కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి సారంగం, బిట్ల కళావతి మోహన్, మాజీ జెడ్పీటిసి అరకాల వీరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, నాయకులు కామిశెట్టి మల్లయ్య, పొనగంటి అంజయ్య, పొనగంటి రవీందర్, చందుపట్ల కృష్ణారెడ్డి, పొనగంటి కొమరయ్య, బల్మూరి మాధవరావు, జెమిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కళాకారులను గుర్తించడం హర్షణీయం

*కేసముద్రం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

నిరుద్యోగులుగా ఉన్న తెలంగాణ ఉద్యమ కళాకారులను గుర్తించి వారి గురించి చట్ట సభల్లో మాట్లాడడం హర్ష ణీయమని మండలానికి చెందిన ఉద్యమ కళాకారులు అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు న్యాయం జరగాలని శాసనమండలిలలో ప్రస్తావించడం నిరుద్యోగ కళాకారులకు మనోధైర్యాన్నిచ్చిందన్నారు. కళాకారుల పట్ల సానుకూలంగా స్పందించిన మహేష్‌కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతగా కళాకారులు ఆదివారం కేసముద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసారు. కార్యక్రమంలో మండలంలోని నిరుద్యోగ ఉద్యమ కళాకారులు భూక్య శ్రీనివాస్, భూక్య బాలు, తరాల సంపత్ పాల్గొన్నారు.

## మోటార్లకు కెపాసిటర్లు బిగిస్తే విద్యుత్ ఆదా

*కేసముద్రం రూరల్,డిసెంబర్22,ప్రభాతవార్త:*

వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగిస్తే విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ విజయ్ అన్నారు. ఆదివారం మండలంలోని కల్వల గ్రామంలో పొలంబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వినియో గదారుల అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ కేపాసిటర్లు వాడడం వలన విద్యుత్ ఆదా అవుతుందని ప్రయోగాత్మకంగా రైతులకు చూపెట్టడం జరిగిందన్నారు. ఆటోమెటిక్ స్టాటర్‌లు వాడడం వలన విద్యుత్ నియంత్రణ పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉంటూ ప్రమాధాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. నాణ్యమైన తీగెలు వాడడం, ఇంట్లో, బావుల వద్ద ఎర్తింగ్ చేయడం, రేకుల షెడ్ పై నుండి తీగెలను ఏర్పాటు చేస్తే పివిసి పైప్‌లను వాడాలన్నారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే శాఖ అధికారులకు తెలియజేయాలని రైతులు మరామత్తు పనులు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, రావుల మురళి, ఎఈ రాజు, లైన్ ఇన్‌స్పెక్టర్లు శ్రీను, లైన్‌మెన్ శ్రీనివాస్, యశ్వంత్, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## దళిత, అణగారిన వర్గాలు అంబేద్కర్, పూలేలను ఆదర్శంగా తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



దళిత అణగారిన వర్గాలు డాక్టర్ బిఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతి రావు పూలేలను ఆదర్శంగా తీసుకొని చదువుపై శ్రద్ధ వహించి జ్ఞానాన్ని సాధించాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు కాసిపేట లింగయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ఆధ్వర్యంలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారు పులి మోహన్ అధ్యక్షతన ఆదివారం గోదావరిఖనిలోని పూలే, అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వారు పాల్గొని పూలే, అంబేద్కర్ విగ్రహాలకు జ్ఞానమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి అంబేద్కర్లు పుట్టాలని, బాబా సాహేబ్ అంబేద్కర్, జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శులు మంతెన లింగయ్య, బత్తుల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కృష్ణయ్య, రామగుండం కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, నాయకులు శనిగరపు రామస్వామి, ఆకునూరి బాలాంకూస్, దుబాసి బొందయ్య, పెరిక రవి, ముల్కల అశోక్, ఎండి.నవాబ్ తదితరులున్నారు.

## గుర్తింపు సంఘంగా ఎఐటియుసిని ఓర్వలేకపోతున్న తోటి సంఘాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో గుర్తింపు సంఘంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఎఐటియుసి గెలిస్తే తోటి కార్మిక సంఘాలు ఓర్వలేక పోతున్నాయని, ఇది ట్రేడ్ యూనియన్ విధానానికి మంచి పద్ధతి కాదని, పాలి పగ లాగా ఎఐటియుసిపై అనవసర విమర్శలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య తిథిగా హాజరై మాట్లాడారు. ఏడవ సారి జరిగిన గుర్తింపు ఎన్నికల్లో ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిస్తే తోటి కార్మిక సంఘాలు ఓర్వడం లేదని, పైగా పస లేని విమర్శలు చేస్తూ కార్మికుల మనస్సుల్లో ఎఐటియుసిపై విష బీజాలు నాటుతూ వారిని అయోమయానికి గురి చేస్తున్నాయని ఆరోపించారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసిన ఎఐటియుసి ఎదురొ ్కంటుందని అన్నారు. సింగరేణికి రావాల్సిన 33వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలో పాతబడిన మిషన్‌లతో బొగ్గు ఉత్పత్తి చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, కొత్త మిషన్‌ల కోసం బడ్జెట్ అవసరం ఉందని, యాజమాన్యం వద్ద బడ్జెట్ లేని, ఎన్టీపీసీకి సరఫరా చేస్తున్న బొగ్గు డబ్బులతో కార్మికులకు జీతాలు అతి కష్టం మీద ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఇస్తే సింగరేణి మనుగడ కొనసాగుతుందని




అన్నారు. అదేవిధంగా యూనియన్ మెంబర్ షిప్‌కు కార్మిక వర్గం సహకరించి ఎఐటియుసిని బలోపేతం చేయాలని కోరారు. ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, గౌతం గోవర్ధన్ మాట్లాడగా, నాయకులు రంగు శ్రీను, ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, పెర్క మహేందర్, మిట్ట శంకర్ తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో ఉత్తమ ఉద్యోగులు వీరే

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.






సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వివిధ గనుల్లో పని చేస్తున్న 4 గురు అత్యుత్తమ సేవలు అందించినందుకు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఏరియా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిఇపారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిలో ఓసిపి3 సిహెచ్‌పి డిప్యూటీ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ జి.ప్రదీప్ కుమార్, ఓసిపి 3 అడిషనల్ మెనేజర్ తాళ్లూరి శ్రీధర్, ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్ ఎలక్ట్రీషియన్ బి.రఘు, ఓసిపి 3 ఇపి ఆపరేటర్ తాండ్ర సత్యనారాయణ ఉన్నారు. వీరిని సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో జరుగనున్న వేడుకల్లో జిఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.

## కాకా వెంకటస్వామికి కొవ్వొత్తులతో నివాళులు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర పేదల పెన్నిధి కాకా వెంకటస్వామి 10వ వర్ధంతి సందర్భంగా కొవ్వతులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనగారిన వర్గాల ప్రతినిధి, అట్టడుగు పేదల పెన్నిధి జాతీయ స్థాయిలో పదవులకు వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ అని కొనియాడారు కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతారని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కాకా కు కొవ్వతులతో ఘనంగా నివాళులు అర్పించారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుల సదాశివ్ గాజుల శివశంకర్, అసరి ఎర్రయ్య, మేర శంకరయ్య, అసరి గడ్డం కొమురయ్య, కర్నా మోహన్ రెడ్డి, కొలిపాక వెంకన్న, కర్ర శ్రీనివాస్ రెడ్డి, జంగా రాజయ్య తదితరులు పాల్గొన్నారు...

## మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి (కాకా) వర్ధంతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి (కాకా) వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా జిఎం బి.వెంకటయ్య హాజరై మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి (కాకా) చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఇఎం మాట్లాడుతూ భారత పార్లమెంట్ సభ్యునిగా, నిరుపేదల పెన్నిధిగా, కేంద్ర మంత్రిగా అందరూ అభిమానంగా జి.వెంకటస్వామిని కాకాగా పిలుగుచుకుంటారని, ఆయన మామూలు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదగడానికి వారు పేదలకు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్, డివైపిఎం వేణుగోపాల్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## మాజీ మంత్రి కాకకు ఘన నివాళులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మాజీ కేంద్ర మంత్రి, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు , కార్మిక సంఘం నాయకుడు గడ్డం వెంకట స్వామి కాకా వర్ధంతి ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌరస్తాలో వెంకటస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటస్వామి కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేశాడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు, అబ్బయ్య సజ్జత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 68 ఎస్జిఎఫ్ఐ అండర్19 వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

జూలపల్లి,ప్రభాతవార్త:



68 ఎస్జిఎఫ్ఐ అండర్19 వాలీబాల్ జాతీయస్థాయి పోటీలకు జూలపల్లి కి చెందిన టెక్కం సృనిక్ ఎంపిక కావడం జరిగింది.ఈ నెల10,11,12 తేదిలలో నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలంలోనీ గుండుమాల గ్రామంలో జరిగిన రాష్టస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు.ఈ నెల 22 నుండి 26 వరకు తెలంగాణలోని నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నాడు.ఎంపికైన సృనిక్ ను జూలపల్లి సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు,గ్రామ ప్రజలు,ప్రజాప్రదినిధులు అభినందించారు.

## ఘనంగా మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా)వర్ధంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున వివేక్ యువసేన అధ్యక్షులు పాటకుల మహేష్ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 10వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోచాలు మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధుడు తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమ వీరుడు,సింగరేణి బాంధవుడు కార్మిక పక్షపాతి,అణగారిన వర్గాల ప్రతినిధి పదవులకు వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి (కాకా) వెంకటస్వామి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్,బండి స్వామి,శాతాల కాంతయ్య,దండే వెంకటేశం,అమరగని లింగయ్య,ఫకీర్ మహమ్మద్,చెరుకు కనకయ్య,పెసరు లచ్చయ్య,చింతమల్ల వీరయ్య,పాటకుల కృష్ణ,గీసా శంకరయ్య,చిదురు వెంకటరాజం,చిదురు శ్రీనివాస్,కొప్పుల శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



# నిజానపురం శంకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి

**చొప్పదండి ప్రభాతవార్త**

చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు తండ్రి నిజానపురం శంకరయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా కాంగ్రెస్ నాయకులతో కలిసి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం.పరామర్శించారు అనంతరం చొప్పదండి పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి, నలిగంటి మల్లీశ్వరి, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, చిలుముల స్వప్న, మునిగాల చందు, గుర్రం రాజేందర్ రెడ్డి, కడారి శంకర్, చీకటి కుమారస్వామి, జక్కుల అనిల్ కుమార్, గాజంగి రాములు, పెద్ది రాజేందర్, నల్లాల అఖిల్, మచ్చ రమేష్, కోలాపురి శ్రీకాంత్, కట్టెకోల లక్ష్మణ్, బండారి ఆంజనేయులు, పెద్ది శ్రీనివాస్, తొడేటి డేవిడ్, సత్తు శ్రీనివాస్, ఇరుకుల్ల సంతోష్, బండారి సంపత్, రాజన్నల



తిరుపతి, సంబోజి సునీల్, వెల్మ కృష్ణారెడ్డి, మారం శ్రీనివాస్ యాదవ్, కళ్యాణపు శ్రీనివాస్, దూస కైలాసపతి, సోమిడి శ్రీనివాస్, రమేష్, తిరుపతి రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పల్లెల్లో ఆర్టీసీ బస్సులు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### ఉచిత బస్సు సిటీకే పరిమితమా అంటున్న జనం



**గంగాధర.. ప్రభాతవార్త** గంగాధర మండలం గర్షకుర్తి గ్రామం లో ఆర్టీసీ బస్సు సేవలు శూన్యం గంగాధర మండలంలోని అతిపెద్ద గ్రామం గర్శకుర్తి 12 వేల జనాభా ఉన్న గ్రామంలో ఆర్టీసీ బస్సు లేక చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు గత 20 సంవత్సరాలు నుండి నడిచిన బస్సు , సంవత్సరము నుండి నడవడం లేదు గర్షకుర్తిగ్రామంలో ఉదయం 5 గంటలకు బయల్దేరి ఆరు గంటలకు కరీంనగర్లో ఉండే బస్సు ఆ బస్సు నడవడం వల్ల రైతులకు కూరగాయలు ఎగుమతికి మరియు దిగుమతికి చాలా ఉపయోగకరంగా ఉండెను, సామాన్యులకు కుటీర పరిశ్రమ వ్యక్తులకు ఉదయాన్నే బస్సు ఉండడంవల్ల చాలామందికి ఉపయోగకరంగా ఉండే ను తిరిగి ఆరు గంటలకు కరీంనగర్ నుండి గర్శకుర్తి వచ్చి మళ్లీ వేములవాడ వెళ్లే బస్సు ద్వారా వేములవాడ దేవస్థానం కు చిన్న చిటీకే వ్యాపారులకు బీదవారికి చాలా అనుకూలంగా ఉండేది ఈ బస్సు లేకపోవడం వల్ల ఆటో కిరాయి 300 నుండి 500 రూపాయల వరకు కిరాయితో బీద ప్రజలు వెళ్తున్నారు కరీంనగర్ లేక వేములవాడ వెళ్లే గ్రామ ప్రజలు చాలా బాధకరమైన విషయంగా గుర్తిస్తున్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ ఉచితాలు ఉన్నాయి కానీ పల్లెల్లో ప్రజలకు ఎలాంటి లాభకరంగా లేదు ఉదయాన్నే ఘర్షకుర్తి వచ్చే బస్సు వల్ల గర్షకుర్తి, ఆచంపల్లి, చిన్నచంపల్లి , రంగారావుప ల్లి ,ఉప్పరమల్లెల, తాడిగిరి విలాసాగర్ ఈ గ్రామాలకు చాలా ఉపయోగకరంగా ఉన్నది అని గ్రామస్తులు చెప్పడం జరుగుతుంది, కరీంనగర్ నుండి రాత్రి 9 గంటలకు బయలుదేరి గర్శకుర్తి గ్రామంలో నైట్ అవుటు చేసి ఉదయాన్నే 5 గంటలకు వెళ్లే బస్సు వల్ల ప్రజలకుచాలా లాభాలు అనుకూలంగా ఉంటుంది కావున కరీంనగర్ ఆర్టీసీ డిఎం గారు దృష్టిలో పెట్టుకుని బీద ప్రజలకు ఉపయోగపడేలా బస్సు లు నడపాలని ప్రజలు ఆవేదన చెందుతున్నారు

# ధ్యానం చేస్తే మానసిక ప్రశాంతత లభిస్తుంది

### సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు ధ్యానం చేస్తే మానసిక ప్రశాంతత లభించడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో మెడిటేషన్ దినోత్సవం గణిత దినోత్సవాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రతిరోజు ప్రతి ఒక్కరు 15 నిమిషాల నుండి 30 నిమిషాల వరకు మరి ధ్యానం చేసినట్లయితే మనసుకు చాలా ప్రశాంతత లభిస్తుందని అన్నారు దీనివలన ఆరోగ్యం నిలబడగా ఉంటుందని తెలిపారు మనసు నిచ్చలంగా ఉంటేనే మనం చేయవలసిన పనులన్నీ యధావిధిగా చేస్తామని అన్నారు ఎప్పుడూ



కంగారుగా ఉండవద్దని సూచించారు అనంతరం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా ముందస్తుగా గణిత దినోత్సవ వేడుకలను నిర్వ హించారు విద్యార్థులకు గణితం పై మక్కువ ఎలా పెరగాలో సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా కాక 10 వ వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

పేదల పెన్నిధి, మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) పదవ వర్ధంతి వేడుకలను ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ.... ప్రైవేట్ రంగంలో కార్మికులకు, వారి కుటుంబాలకు పెన్షన్ స్కీం అమలయ్యేలా చేసిన ఆద్యుడు కాకా అని, పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో కాక వెనుకడు వేసిన రోజు లేదని, అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహానీయుడు అని, రాజకీయ భీష్ముడు, కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్, గుండ్ల వెంకన్న, రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గోలి కిరణ్, పెద్ది కుమార్, రాజబాబు, కొముర‌య్య, రాజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు గామా ఫౌండేషన్ చేయూత

**చొప్పదండి ప్రభాతవార్త** గామాఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈఓ దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు గామాఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా లో భాగంగా చొప్పదండిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పాల్ మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం సి ఓఇప్పనపల్లి తుకారం, కట్ల నాగరాజు,మారంపల్లి నాగభూషణం, అనుమల రాజు ,దూస కై లాసపతి, ఎలిగేటి వెంకటేశం, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త

# పందులతో ప్రజలకు ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

### చేతికి అందిన పంట ఐకెపి లో పందుల పాలాయే రైతుల గోస ఎవరికీ చెప్పిన పట్టించుకునే అధికారి లేడు



**గంగాధర... ప్రభాత వార్త** కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో గల గర్షకుర్తి గ్రామంలో పందుల బెడదతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ గర్షకుర్తి గ్రామంలో చాలా పందులు ఉన్నాయని ఈ యొక్క పందుల వలన పంట పొలాలలో నారుమళ్లను పూర్తిగా నాశనం చేసి తినేస్తున్నాయని రైతులు గోడు విలపిస్తున్నారు. సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాధుడే లేడు కలెక్టర్ అయిన తక్షణమే స్పందించి ఈ యొక్క పందుల బాధ నుంచి మాకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం మొలక దశ నుండి చివరి దశ వరకు వచ్చిన పందుల వల్ల పంట నష్టాలు చాలా జరుగుతున్నాయని ఊరిలో ఉన్నటువంటి పందుల పెంపకదారులు పట్టించుకోవడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వృద్ధాశ్రమం,బాలసదన్ లో పరుపులు పంపిని చేసిన పంచాయతీ కార్యదర్శి

**గంగాధర ప్రభాతవార్త**



గంగాధర మండలం పరిధిలోని మంగపేట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మాల్యాల అఖిల్ కరీంనగర్ లో గల ప్రభుత్వా వికలాంగులు వృద్ధాశ్రమం బాలసదన్ లో 52 పరుపులు పంపిని చేశారు. ఈకార్యక్రమనికి ముక్య అతిధి గా డివిజనల్ పంచాయతీ అధికారి. శ్రీనివాస్ గంగాధర మండల పంచాయతీ అధికారి జనార్ధన్ రెడ్డి హాజరై అయ్యారు.ఇటువంటి మంచి కార్యక్రమం చేసిన పంచాయితీ కార్యదర్శిని అభినందించారు.కొత్తపల్లి ఈ పంచాయితీ ఆపరేటర్ అబ్దుల్ రహీం పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమనికి మల్యాల శంకర్ గ, డి డబ్ల్యు ఓసబిత , గంగాధర మండల పంచాయతీ అధికారి జనార్ధన్ రెడ్డి , కొత్తపల్లి ఈ పంచాయితీ ఆపరేటర్ అబ్దుల్ రహీమ్ , సయ్యద్ ఇలియాజ్, రాచకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ట్రస్మ ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన కరస్పాండెంట్లు

**చొప్పదండి ప్రభాతవార్త** హైదరాబాదులో ట్రస్మా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి చొప్పదండి మండలంలోని కరస్పాండెంట్లు తరలి వెళ్లారు .ఈ మేరకుట్రస్మ మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో కరస్పాండెంట్లు తరలి వెళ్లారు ట్ర స్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి కరస్పాండెంట్లు తిప్పర్తి శ్రీనివాస్ కునమల్ల దేవానంద్ కడారి రవికుమార్ తమ్మిడి కనకరాజు నాగోతు వినోద్ కుమార్ సింహాచలం జగన్మోహన్ స్వామి కొండ గంగయ్య ఒడ్నాల స్వప్న కూర్మాచలంరత్నాకర్ తదితరులు వెళ్లారు

# బీసీలు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాడాలి

**ఉమ్మడి జిల్లా బిసి సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త : డిసెంబర్ 22:



బీసీలు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాడాలని, జనాభా ప్రాతిపదికపై బీసీ ల హక్కులను సాధించుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అన్నారు వేములవాడ పట్టణ బీసీ సాధికారిత కమిటీని వేములవాడ మున్నూరు కాపు సత్రం లో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య అనుమతితో ఆదివారం పొలాస నరేందర్ ప్రకటించారు. బీసీలకు చెందిన 25 కులాల నుండి, నూతనంగా ఎన్నికైన పట్టణ బీసీ సాధికారిత కమిటీకి నియామక పత్రాలను అందజేసి, వారిని నరేందర్ అభినందించారు. బీసీ సాధికారిత సంఘం పట్టణ అధ్యక్షులుగా తూపూకారి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా రోళ్ళందుల వెంకటేష్, అధికార ప్రతినిధిగా గంగ శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా కనపర్తి సుధాకర్ ,సాగరం రాజు ,కూర రవీందర్, నేరెళ్ల నారాయణ గౌడ్ తో పాటు మిగతా కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. ఈ సందర్భంగా పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాడాలని, జనాభా ప్రాతిపదికపై బీసీ ల హక్కులను సాధించుకోవాలని అన్నారు గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ లకు ఎన్నో వాగ్దానాలను చేసి అధికారం లోకి ప్రభుత్వాలు వచ్చాయని, బీసీ లకు ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను నెరవేర్చేదాక బీసీలు పోరాడాలనీ అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కార్యదర్శి పొలాస వాసు, కొండ కనకయ్య, రాపెల్లి వెంకట రమణ, కూరగాయల కొమురయ్య, కౌన్సిలర్ మారం కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆన్‌లైన్ మాధ్యమాల్లో కించపరిచే ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

**- వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. వీర ప్రసాద్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



సోషల్ మీడియా వేదికగా తప్పుగా, వ్యక్తులను కించపరచడం, మనోభావాలు దెబ్బ తీసేలా కామెంట్స్ పెట్టడం, ఒకరి పై ఒకరు వ్యక్తి గతంగా దూషణలు చేసుకోవడం, అసత్య ప్రచారాలు చేయడం, కల్పితాలు సృష్టించడం మానుకోవాలని, అలా ఎవరైనా చేస్తే చట్ట పరంగా వ్యవహరించాల్సి వస్తుందని వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. వీర ప్రసాద్ హెచ్చరించారు. అలాగే అనుమతి లేకుండా సమావేశాలు, ర్యాలీలు చేపట్టడం, శాంతి భద్రతలకు విఘాతం కల్పించడం, ఇతరులకి పరువుకి భంగం కలిగే విధంగా వ్యవహరించడం పై కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని, అలాంటి పనులు చేస్తే కేసులు కూడా నమోదు చేస్తాం అని పేర్కొన్నారు. ఇప్పటికే సోషల్ మీడియా వేదిక అయిన ఫేస్‌బుక్, వాట్సఅప్ గ్రూప్స్, ఎక్స్ వేదిక లో షేర్ చేసిన, పోస్ట్ చేసిన వారి పై ఇప్పటికే కేసులు నమోదు చేశామని, మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మృతునికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రవి శంకర్

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వీరాభిమాని గంగిపెల్లి అలియాస్ (ఎమ్మెల్యే) లచ్చయ్య ఆదివారం మృతి చెందగా మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. తను స్వతహాగా కాంగ్రెస్ నాయకులు అయినా కానీ నేను అంటే చాలా అభిమానించే వారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంటి శంకర్, ముద్దం రవి ఉన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి: డిసెంబర్ 22 ప్రభాతవార్త:

సింగరేణి మండలం గాజుల తండాకు చెందిన మైనార్టీ నాయకులు షేక్ గౌస్ పాషా ఐషా దంపతుల కొడుకు కూతురి అఖిహ దావత్ ఇస్లాం నగర్ లో ఆదివారం ఘనంగా వహించారు . అందరిని మండల కాంగ్రెస్ నాయకులు ఈ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మేదరి టోనీ, ఎండి హనీఫ్, ఎండి యాకూబ్ అలీ, ధారావత్ వినోద్ నాయక్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణానికి చెందిన పసుల వెంకటేష్ వివాహం భీమేశ్వర గార్డెన్ లో ఆదివారం జరిగింది. ఈ వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చల్మెడ వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పట్టణ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, నాయకులు ఆసద్ తదితరులు ఉన్నారు.

## ఇస్లాం మార్గంలో పయనిస్తే ఇహ పరలోకాల్లో సాఫల్యం పొందుతారు

**- ముఫ్తి మోలానా కలీం**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

ఇస్లాం సంపూర్ణ జీవిత విధానమని, ఈ మార్గంలో పయనిస్తే ఇహపర లోకాల్లో సాఫల్యం పొందగలుగుతామని ముఫ్తి మోలానా కలీం అన్నారు. ఆదివారం పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్ లో పట్టణ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ.... మానవుడు పుట్టినది మొదలు మరణించే వరకూ ఏ విధంగా జీవించాలనే నియమాలు, నిబంధనలతో కూడిన దివ్య గ్రంథం ఖురాన్‌లో ఉందని, అది మానవాళికి గొప్ప వరం, జీవన మార్గదర్శి అని చెప్పారు. ఎవరైతే దానిలోని నియమ నిబంధనలను పాటించి, దయ, క్షమ, దైవారాధనతో కూడిన జీవనాన్ని సాగిస్తారో వారు అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. ముస్లిం సహోదరులందరూ భక్తి శ్రద్ధలతో ఐదు పూటల నమాజ్ చేయాలని, సమాజంలో ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి, సోదర భావంతో మెలగాలని, అదే ప్రపంచ శాంతికి దోహదపడుతుందన్నారు. అల్లాను నిత్యం దువా చేయాలని, ఆకలి దప్పులతో అలమటించే అనార్థులను ఆదుకోవాలన్నారు. కష్టకాలంలో ఉన్న వారికి సహాయ, సహకారాలు అందించడమే ఖురాన్ చూపిన రుజు మార్గం అన్నారు. మొహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ అక్రం, ఉపాధ్యక్షులు మొహమ్మద్ అజీమ్, కార్యదర్శి షాహిద్ పాషా, కోశాధికారి ముషాహిద్, మసీద్ అధ్యక్షులు షేక్ ఇమాం, మొహమ్మద్ బషీర్, ముఫ్తీ హయాజుద్దీన్, మోలానా ఆసిముద్దీన్, ఫహద్ పాషా, అంజద్ పాషా, నవాబ్ ఖాన్, గౌస్ బాబా, షేక్ అసిఫ్, సయ్యద్ అతిఖ్, షేక్ ఫిరోజ్ ముస్లిం కమిటీ సభ్యులు, మత పెద్దలు తదితరులు ఉన్నారు.



# వేములవాడ వార్త

## వేములవాడ రాజన్న ఆలయంలో కాలభైరవాష్టమి పూజలు

వేములవాడ ప్రభాత వార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కాలభైరవాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల బీమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రదోష పూజ అనంతరం దేవాలయ ఆవరణలోని కాలభైరవునికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అష్టమి రోజున కాలభైరవునికి పూజలు చేస్తే అన్ని మంచి శకునాలే జరుగుతాయని అర్చకులు వివరించారు. ఈ పూజలో ఆలయ అర్చకులు నవమిలకొండ ఉమేష్ శర్మ, గోపన్న గారి చందు, ఘర్షకుర్తి శ్రీధర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు

## శాసన సభ్యుని సహకారంతో మెగా వైద్య శిబిరం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గౌరాపూర్ గ్రామంలో చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారము రోజున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... మారుమూల గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మల్యాల్ తిలీది వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలివేరి నారాయణ, బండ భాస్కర్ రెడ్డి, బండ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండ అంజయ్య, రమేష్, రవీందర్, శ్రీను, జి నాగభూషణం, కడారి మధు, చిరంజీవి, శేఖర్, తిరుపతి, రాయమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అదే విధంగా మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు వికలాంగులకు దుప్పట్ల పంపిణీ

చింతకాని డిసెంబర్ 22 ప్రభాతవార్త:

సేవా దృక్పథం కలిగి ఉండటం అమోఘమైనదని ఎంపీడీవో ఆర్ రామయ్య పేర్కొన్నారు మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు , అదే విధంగా చదువుకునే పిల్లలకు నోటు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో రామయ్య మాట్లాడుతూ అంబేద్కర్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో నిరుపేదలైనటువంటి వితంతువులకు వికలాంగులకు చదువుకునే విద్యార్థులకు వృద్ధులకు దుప్పట్లు ,నోటు పుస్తకాలు పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు.

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితోనే మోత్కరావుపేట రహదారికి మోక్షం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి

చందుర్తి డిసెంబర్ 22 ప్రభాతవార్త : వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతోనే మోత్కరావుపే ట రహదారి నిర్మాణాని మోక్షం లభించిందని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంంటి రామస్వామి అన్నారు, ఆదివారం చందుర్తి మండల ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్స రాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోత్క రావుపేట రహదారి కోసం పనిచేయ కపోవడం శోచనీయ మన్నారు, ఎన్నికల అప్పుడు లబ్ధి కోసమే మొత్కరావుపేట రోడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చి ఓట్లు వేయించుకున్నారని గుర్తు చేశారు, ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోపే మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఘనత ఆది శ్రీనివాస్ కే దక్కిందన్నారు, కొంతమంది ఇతర పార్టీ నాయకులు మా చొరవతోనే మోత్కరావుపేట రోడ్డు మంజూరు అయిందని చెప్పుతున్నారని, మరికొందరు సెంట్రల్ లైటింగ్ కోసం ఎమ్మెల్యేను కోరడం



జరిగిందని చెప్పుకోవడం ఎంతవరకు సమం జసమన్నారు, ప్రజలు అన్ని గమని స్తున్నారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్ నాయకులు పులి సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

ధర్మపురి ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకట స్వామి వర్ధంతి వేడుకల్ని ఆదివారం స్థానిక నంది చౌక్ వద్ద నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, జక్కు రవీందర్, రఫీయుద్దీన్, అప్పం తిరుపతి, రంగు అశోక్, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో పాడె మోసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిపల్లి లచ్చయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకొని హుటాహుటిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బూరుగుపల్లి గ్రామానికి వచ్చి ఆయన మృతదేహానికి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోశారు. అందరితో కలిసిమెలిసి ఉండే గంగిపల్లి లచ్చయ్య ఇక లేడు అన్న మాటను గ్రామ ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. ఆయన అంతిమయాత్రకు పెద్ద ఎత్తున అశేష ప్రజానీకం హాజరయ్యారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, మండల అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, నాగుల వంశీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర గ్రామాల ప్రజలు నివాళులు అర్పించారు. మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు నివాళులు అర్పించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లె లోని ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన లాస్య ,అనంత చారి వివాహా మహోత్సవంలో ప్రభుత్వ విప్ ధర్మపురి. శాసన సభ్యులు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలియజేసారు, ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. శైలంధర్ రెడ్డి ధర్మపురి నియోజక వర్గ యువజన కాంగ్రెస్ విభాగం అధికార ప్రతినిధి గాజుల విజయ్, నాయకులు మేకల సంతోష్,మున్నూరు కాపు యువత నియోజక వర్గం ఇన్చార్జి సోంశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# కిసాన్ సేవా రత్న జాతీయ అవార్డు స్వీకరించిన పశువైద్యాధికారి డాక్టర్ మనిషా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కిసాన్ సేవ రత్న జాతీయ అవార్డును మెట్‌పల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ స్వీకరించారు. యాదగిరిగుట్టలో ఆదివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ నిర్వహించిన జాతీయ సదస్సులో వ్యవసాయ అనుబంధ రంగం అయిన పశువైద్యం లో పశుసంపదకు అందించిన సేవలకు కిసాన్ సేవ రత్న జాతీయ అవార్డు..ను పశువైద్యాధికారి కొమ్మెర మనిషా పటేల్ స్వీకరించారు. ఈ అవార్డు స్వీకరించినందుకుగాను పశువైద్య అధికారులు సిబ్బంది మిత్రులు మనిషా పటేల్ ను అభినందించారు.




# పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణి

మంథని ప్రభాత వార్త



మంథని మండలంలోని పేద క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు దుస్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ వల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రేమను చూపుతూ ఇతరులకు సహాయం చేసేవారీగా ఉండాలన్నారు. యేసుక్రీస్తు బోధనలు అందరూ ఆచరించద గినవని, ఆయనను అనుసరించి జీవించాలని అన్నారు. కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దగినవన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్థన మందిరం స్థానిక పాస్టర్ దూడ మహేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్,చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద యువతి పెళ్లికి సహాయం చేసి ఆదుకోండి

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన చీకటి లక్ష్మి కీర్తి శేషులు రామ స్వామిల చిన్న కూతురు చీకటి ప్రత్యూష కు ఈనెల 25న పెళ్లి కుద రడంతో నిరుపేద కుటుంబం తండ్రి చిన్నప్పుడే మృతి చెందడంతో తల్లి కూలి పనులు చేసి పోషించింది పెళ్లి ఖర్చులకు కూడా డబ్బులు లేని నిరుపేద కుటుంబం కావడంతో దాతలు ముందుకు వచ్చి ప్రత్యూష పెళ్లికి సహాయం చేయాలని వారి కుటుంబ సభ్యులు విన్నవించుకున్నారు సహాయం చేయవలసిన ఫోన్ పే నెంబర్ 9866430173 సహాయం చేయండి

# యుఎస్ఏ లో మాదన్నపేట విద్యార్థి అనుమానాస్పద మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన బండి వంశీ అనే తెలుగు విద్యార్థి అమెరికాలోని మిన్నెసోటాలో అనుమా నాస్పద స్థితిలో మృతి చెందాడు. బండి రాజయ్య కుమారుడు వంశీ గతేడాది సెయింట్ పాల్‌లోని కాంకోర్డియా యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ చేసేందుకు అమెరికా వెళ్లాడు. అతను శనివారం రాత్రి తన అపార్ట్‌మెంట్ భవనంలోని సెల్లార్‌లో తన కారులో శవమై కనిపించాడు. వంశీ మృతిపై కుటుంబీకులకు ఆదివారం ఫోన్‌లో సమాచారం అందించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్, పార్టీ నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చారు. వంశీ మృతదేహాన్ని వీలైనంత త్వరగా ప్రభుత్వ సహాయంతో భారతదేశానికి తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





# భూమికోసం భుక్తి కోసం పోరాటం ప్రజా సంక్షేమమే సిపిఐ పార్టీ....

**జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ ప్రజలకు**

**లక్షలాది ఎకరాలు పంచిన చరిత్ర మాది ....**

**సిపిఐ 100 వ వార్షికోత్సవ్నాలో మండల ప్రధాన**

**కార్యదర్శి..ఊట్కూరు రాములు....**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ అధ్యక్షతన సిపిఐ మండల కార్య దర్శి ఊట్కూరి రాములు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు డిసెంబర్ 26 సిపిఐ పార్టీ కాన్పూర్ లో పుట్టి 2025 డిసెంబర్ 26 కు 100 సంవత్సరాలు పూర్తి చేసుకునే సందర్భంలో ప్రజలకు పోరాటాల ద్వారా లక్షలాది ఎకరాల సాగుభూమి పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉంది అని ఆయన అన్నారు అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని ఉద్యమాలు పోరాటం చేసి 4500 మంది యువకులు బలిదానం చేసిన చరిత్ర సిపిఐ కి ఉంది భూమి కోసం భుక్తి కోసం ప్రజా సమస్యల కోసం పోరాడే ది సిపిఐ పార్టీ అని ప్రజలు అ్న డ దండలుగా ఉండడం ఆనందదాయకమని అన్నారు పోరాటాలు ఉధృతం చేసి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని ఇండ్ల స్థానాలు వచ్చేవరకు పోరాటాలను ఉద్రిక్తం చేస్తామని అన్నారు అదే విధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే కేంద్రమంత్రి వర్గం నుండి భర్తరపు చేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు అమిత్ షా వ్యాఖ్యాల ద్వారా భాజపా నిజ స్వరూపం బహిర్గతమైందని ప్రధాని మోదీ సమర్థించడపై ప్రజలు గమనిస్తున్నారని మేకపోలిన పులులు అని బిజెపి నాయకుల నైజాం అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కామర వెంకటరమణ మండల కార్యవర్గ సభ్యులు తండా మొండయ్య నిమ్మల మనోహర్ మర్రి విజయ్ సుర మొగిలి మరి పెల్లి తిరుమల వేముల కుమారస్వామి గడ్డం రాజనర్సు పోచయ్య కొండ చరణ్ పెండ్యాల బన్నీ పెండ్యాల అర్జున్ కళ్యాణ్ పాల్గొన్నారు




# ఘనంగా పంచముఖ ఆంజనేయ వార్షికోత్సవం 963 మహిళలతో కోలాట ప్రదర్శ న

## కోలాట ప్రదర్శనకు వరల్డ్ రికార్డు

*భీమదేవరపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త:*

కొప్పూరు శివారులోని పంచముఖ ఆంజనేయ స్వామి 12వ వార్షికోత్స వం భక్తులు ఘనంగా నిర్వహించారు.. ఆదివారం రోజున పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణ ఆవరణలో ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఇనగాల పెద్దిరెడ్డి నేషనల్ కోఆర్డినేటర్ వెంకటరమణరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సమాజంలో అందరూ మంచి నడవడికతో మంచి మార్గంలో ప్రయాణించాలని ఇలాంటి కార్యక్రమాలు ద్వారా పడతాయని అన్నారు. అన్నదాన కార్యక్రమం జరిగిన అనంతరం గతంలో 423 మహిళలతో కోలాట ప్రదర్శన స్పిరిచువల్ బుక్






ఆఫ్ వరల్డ్ రికార్డును నమోదు చేసుకోగా 963 మహిళా మణులతో కోలాట ప్రదర్శన పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం రికార్డును బ్రేక్ చేసి వరల్డ్ రికార్డు పొందడం ఆనందంగా ఉందని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవి, కొప్పూరు మాజీ సర్పంచ్ గద్ద రాజమణి సమ్మయ్య, హుజురాబాద్ ఎల్కతుర్తి భీమదేవరపల్లి ప్రజాప్రతినిధులు మండల నాయకులు వివిధ ప్రాంతాల నుండి మహిళలు గ్రామస్తులు 2000 భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ

*వరంగల్ క్రైమ్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:*

వరంగల్ నగరంలోని ప్రముఖ సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ కార్పొరేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తత్తరి లక్ష్మణ్ ను ఆదివారం మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఆర్. మాధవి, డాక్టర్ కే. తిరుపతిరెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి , డాక్టర్ పోలా నటరాజ్ లతో మాట్లాడి లక్ష్మణ్ కు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సంరక్ష హాస్పిటల్ లో అందుతున్న వైద్య సేవల గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. లక్ష్మణ్ పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ తో పాటు కాంగ్రెస్ నాయకులు గోరంట్ల రాజు , ఏకాంబరం, రఘు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఇబ్బందులు

**-ఎస్ఎస్ ఏ ఉద్యోగుల నిరవధిక సమ్మె**

**-పూర్తి గాని విద్యార్థుల సిలబస్ ఆగిన**

**ఆధార అప్డేట్ ఆన్లైన్ హాజరు నమోదు**

**-ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీలు పనిచేసే బోధన బోధనేతర సిబ్బందికి ఇచ్చిన మాట ప్రకారం వారి సమస్యలు పరిష్కరించకపోవడంతో నిరవధిక సమ్మె చేస్తుండడంతో విద్యార్థుల సిలబస్ పూర్తికాక పోవడంతో పాటు ఆధార్ నమోదు ఆన్లైన్ ప్రక్రియ ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేజీబీవీల్లో పనిచేసే బోధన, బోధనేత రసిబ్బంది విధులు బహిష్కరించడంతో కేజీబీవీ లలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారువిద్యార్థు ప్రధానంగా సమగ్ర శి క్షఉద్యోగులు సమ్మెకు దిగడంతో ఈ సమస్యలు ఉ త్పన్నమవుతున్నాయి. ఈనెల 10 నుంచి సమగ్ర శి క్షఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టడంతో కేజీబీవీ ఉద్యోగులు పూర్తిస్థాయిలో పాల్గొంటున్నారు. ఇ ప్పటికే పదో తరగతితో పాటు, ఇంటర్మీడియెట్ సి లబస్ పూర్తిస్థాయిలో కాలేదు. ఉద్యోగులు త మసర్వీసును క్రమబద్ధీకరించాలని, మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్లతో సమ్మె చేస్తు న్నారు. జిల్లాలో సుమారు 360 మంది సమగ్ర శి క్షఅభియాన్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వీరందరూ సమ్మెలో పాల్గొనడంతో విద్యార్థుల తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులుఆందోళన వ్యక్తం చేస్తున్నారు తప్పనిసరి ఉన్న పనులను మాత్రం చేస్తున్నప్పటికీ బోధనపై వేటు పడుతోంది. కేజీబీవీల్లో పనిచేస్తు న్నవీరంతా విధులు బహిష్కరించడంతో ఆయా పా ఠశాలల్లో చదువు ఆగిపోయింది. పదో తరగతి, ఇం టర్ విద్యార్థులకు సిలబస్ చివరి దశలో ఉన్నాయి. సిలబస్ మిగిలి ఉండటం విద్యార్థులు, తల్లిదండ్రు లు ఆందోళన చెందుతున్నారు. మార్చిలో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సమ్మెతో విద్యార్థు లకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉంది. ఉన్నతాధి కారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపా లని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆగిన ఆన్లైన్ హాజరు నమోదు... ప్రస్తుతం పలు పాఠశాలల్లో ఆన్లైన్ హాజరు నమో దుతోపాటు, ఆన్లైన్ ఆధార్ ప్రక్రియ నమోదు ఆగిపోయాయి. ఇవన్నీ సమగ్ర శిక్ష ఉద్యోగులే చేయాల్సి ఉంటుంది. వీరంతా సమ్మెలో ఉండటం సమస్య పరిష్కరించే వరకుఉద్యమం చేపడతాం. డిమాం డ్లను పరిష్కరించేలా చూడాలి. ప్రభుత్వం ఇచ్చి నహామీలను నెరవేర్చాలి. త ప్ప నిసరి పరిస్థితుల్లోనే ఆందోళన చేస్తున్నాం. మా డిమాండ్లను నెరవేర్చాలి కేజీబీవీ ల లో పనిచేసే ఉద్యోగులు పేర్కొంటున్నారు జగిత్యాల జిల్లాలో కేజీబీవీలు 13 సిబ్బంది 360బోధన సిబ్బంది 270 బోధనేతర సిబ్బంది 90 మంది ఉన్నారు ఆన్లైన్ ప్రక్రియ స్తంభించిపోతున్నాయి. కంప్యూటర్ ఆ పరేటర్గా, ఏపీవోలుగా, సాంకేతిక ఉద్యోగులుగా, మేనేజర్గా సిబ్బంది ఉంటారు. మండలస్థాయిలో ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటాఎంట్రీ ఆపరేటర్లు, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో రిసోర్స్ పర్స న్లు, పీఈటీలు, ప్రత్యేకాధికారులు ఉంటారు. వీరంతా సమ్మె చేయడంతో పనులన్నీ నిలిచిపోతున్నాయి.సమగ్ర శిక్ష ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటంతో కొం తఇబ్బందికరంగా మారింది. కొంత మంది సమ్మెలో ఉన్నా కొందరు విధులకు వచ్చి వెళ్తున్నారు. ఆధార్ అప్డేట్ ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చూడాలని బోధనకు సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు డిమాండ్లు తక్షణమే అమలు చేయాలి ఆర్డీవో కార్యాలయం ఎదుట సమ్మె చేస్తు న్నసమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ప్రధా నడిమాండ్లు.... .. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి. ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజీ కల్పించాలి. .. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.20 ల క్షలు, ఆరోగ్యబీమా రూ.10 లక్షలు కల్పిం చాలి. పీటీఐలకు మిగతా ఎస్ఎస్ఏ ఉద్యోగు లవలే రూ.12 వేల వేతనం ఇవ్వాలి. .. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి. .. 61 ఏళ్లు నిండిన ఉద్యోగులకు రూ.20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. .. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. .. రీఎంగేజ్ విధానం తొలగించాలి అను డిమాండ్లతో కేజీబీవీ లో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది మెసేజ్ చేస్తున్నారు .

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి సమ్మె చేస్తున్న కేజీబీవీ బోధన, బోధనే తర సిబ్బంది సమస్యను ప్రభుత్వం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

## వరంగల్ నగరంలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

*వరంగల్ క్రైమ్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:*

వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ వరంగల్ సబ్ డివిజన్ లోని రౌడీ షీటర్ల కు ఏసీపి కార్యాలయం ఆవరణలో ఏసిపి మందిరం నాయక్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వరంగల్ సబ్ డివిజన్లోని సమాజంలో రౌడీషీటర్స్ అందరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం గాని , భూ కబ్జాలు, సెటిల్మెంట్లకు పాల్పడవద్దని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, ఇంతేజార్గంజ్ ఇన్స్పెక్టర్ సుకూరు, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ జె.వెంకటరత్నం, సబ్ డివిజన్ ఎస్సైలు విటల్, నవీన్ కుమార్, సందీప్, సురేష్, శ్రీకాంత్ లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

కమలాపూర్, ప్రభాత వార్త:



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేసీఆర్ కుటుంబాన్ని ఆదుకోవడంపై దృష్టి సారిస్తున్నారని తెలంగాణ శాసనమండలి సభ్యుడు బల్మూరి వెంకట్ విమర్శించారు. ఆదివారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామ పర్యటనకు వచ్చిన ఆయన ఇటీవల కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన దేసిని ఐలయ్య గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నేతలతో సమావేశమై పార్టీ అభివృద్ధి, ప్రజల సమస్యలపై వెంకట్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...

ఫార్ములా రేసింగ్‌పై కౌశిక్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, రైతులు, ఇతర నియోజకవర్గాల సమస్యలను పరిష్కరించడం కంటే కేసీఆర్ కుటుంబ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే ఎందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని వెంకట్ ప్రశ్నించారు. దళిత స్పీకర్‌ను అవమానించడాన్ని వెంకట్ ఖండించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ కాస్త మేతక అని, నేను కాస్త రఫ్ అని ఎమ్మెల్యేకు దీటుగా సమాధానాలు ఇస్తామని చెప్పారు. ఇద్దరం కలిసి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి బాటలు వేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ని కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఘనంగా సన్మానించగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తమతో కలిసి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరుకాల వీరేశలింగం, మార్కెట్ డైరెక్టర్ గట్టు శ్రీధర్, శివ కృష్ణ, కొండ రమేష్, హనుమాన్ ప్రసాద్, ఓదెలు, నర్సింగం, మొగిలిచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 16వ వార్డు సి ఎస్ ఐ చర్చ్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనీ కేక్ కట్ చేసి,క్రైస్తవ సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది..ప్రభుత్వం ఏర్పడ్డ ఒక్క ఏడాదిలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.అందరితో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకం..యేసు ప్రభువు ఆలోచనలు బోధనలు వారి జీవితం సేవా ప్రేమ దయ త్యాగం అనేది నేటి ప్రపంచం ఆచరించాల్సిన అవసరం ఉందనీ అన్నారు.ప్రతి ఒక్కరూ వారి మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలి...ఇతర మతాలను ద్వేషించకుండా కలిసి ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం..సి ఎస్ ఐ చర్చ అభివృద్ధి కి తన వంతుగా కృషి చేశామని గుర్తు చేశారు...సి ఎస్ ఐ చర్చ్ తో నాకు 50 ఏండ్ల అనుబంధం ఉందని గుర్తు చేశారు.రాజకీయాలు ఎన్నికల వరకు పరిమితం అభివృద్ధి నిరంతరం ప్రక్రియ.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,స్థానిక కౌన్సిలర్ కూతురు రాజేష్,జిల్లా డి ఎస్ సి డి ఓరాజ్ కుమార్, డిఎండబ్ల్యూఓ చత్రు, ఎమ్మార్వో రామ్మోహన్ ,సీనియర్ నాయకులు బాలే శంకర్,డిష్ జగన్, కౌన్సిలర్ పంబాల రాం కుమార్,నాయకులు పొతు నూక మహేష్,సుమన్ రావు, గంగారాం, రంగు రమేష్,విగ్నేశ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయి కుమార్,పాస్టర్ అసోసియేషన్ సెల్విన్,జీవరత్నం, క్రైస్తవ సోదర సోదరిమణులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్,ఎంఎల్సి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మండలం లోని మల్లన్నపేట దొంగ మల్లన్న స్వామి జాతర ఆదివారం కావటంతో భక్తుల తో కిక్కిరిసి పోయింది.స్వామి వారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజేందర్ శర్మ పూర్ణకుంభంతో వేద మంత్రాల మధ్య స్వాగతం పలికారు స్వామి వారికి ప్రభుత్వ విప్,పట్ట భద్రుల ఎం ఎల్ సి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిలువెత్తు బంగారం (బెల్లం) తో తులాభారం నిర్వహించి భక్తులకు పంచి పెట్టారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ సంతోష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,వైస్ చైర్మన్ పురపాటి రాజి రెడ్డి, మాజి ఉపసర్పంచ్ బేర కిషోర్,యూత్ అధ్యక్షులు పురంశెట్టి గౌతమ్,సరసాని తిరుపతి రెడ్డి,సుద్దాల శేఖర్, నేరెళ్ల మహేష్, సిద్దేంకి రమేష్,లక్కం మల్లేష్,లంబ లస్మయ్య,రంగు శ్రీను, కొండ్ర గంగారెడ్డి,తాడూరి సత్యనారాయణ, గురుజల బుచ్చిరెడ్డి,దేవరకొండ శ్యామ్ మాజి సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# జమ్మికుంటలో ఘనంగా మిని క్రిస్మస్ వేడుకలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లో గెత్సమనే ప్రార్థన మందిరంలో కరుణాపురం పాస్టర్ జోజి పాల్ ఆధ్వర్యంలో ఆదివారం మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా క్రైస్తవ సహోదరి, సహోదరిమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్నపిల్లలు కీర్తనలు పాడుతూ నృత్యం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే క్రైస్తవ సహోదరి, సహోదరులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరికోప్పుల కొండయ్య, వీరారపు, రామనాథం, ఎర్ర సారయ్య, గుల్లి కుమార్, మోలుగురు మొగిలి, పెద్ద మల్లయ్య, మహేష్, రమేష్, సూర ఎల్ల స్వామితో పాటు క్రైస్తవ సహోదరి, సహోదరుమనులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాలను వెలికతీసేందుకు అబాకస్

## - జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యార్థుల నైపుణ్యాలను వెలికతీసేందుకు అబాకస్ ఎంతో దోహదపడుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోఆదివారం అబాకస్ ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ విద్యతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పై సాధన చేస్తే భవిష్యత్తుకు బంగారు బాట వేసినట్లేనని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.చాలామంది విద్యార్థులు గణితశాస్త్రంలో మంచి మార్కులు సాధించడానికి అబాకస్, వేదగణితం, స్పీడ్‌మాథ్స్ లాంటి ప్రత్యేక శిక్షణ అవసరం అన్నారు. విద్యార్థులు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలంటే నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యం తో ముందుకు సాగినప్పుడే అనుకున్న విజయాలు సాధిస్తారని అబాకస్ ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమనిన్నారు.ఈకార్యక్రమంలో ఎడ్లగట్ట గంగాధర్ మరియు పిల్లలు, మరియు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## -24 ఏండ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త: డిసెంబర్ 22:



వేములవాడ రూరల్ మండలం నూకల మర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999 2000 సంవత్సరంలో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందరికీ గుర్తుండిపోయే విధంగా లక్ష రూపాయలతో పూర్వ విద్యార్థులు ఉచిత వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయుల తమ అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. నాటి విద్యాబోధన తోనే తాము ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. 24 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో సంతోషంగా ఉన్నదని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు..